తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140 పేజీలు : 10+4 వెల : 6.50


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

**ఖలిస్థాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్** కెనడాలో కాల్చివేత

**నేపాల్‌లో వరదల బీభత్సం:** ఐదుగురు మృతి

5లో

## 'రా' చీఫ్‌గా రవిసిన్హా



**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం(రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల30వ తేదీకల్లా పదవీకాలం పూర్తి కావస్తుండటంతో వైదొలుగుతున్నారు. 1988 బ్యాచ్ ఛత్తీస్‌గడ్ కేడర్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం ఈవిభాగంలో సెకండ్ ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గడచిన ఏడేళ్లుగా ఆపరేషన్ డివిజన్‌ను

≫2

# కందుకూరు దాకా 'మెట్రో' కూత



సోమవారం తుమ్మలూరు సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

### శంషాబాద్, మహేశ్వరం మీదుగా ఏర్పాటు చేస్తాం: సిఎం కెసిఆర్ హామీ

**మహేశ్వరం నియోజకవర్గానికి 160 కోట్ల నిధులు మంజూరు.. మెడికల్ కాలేజీ కూడా..**

కాంగ్రెస్ వల్లే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల్లో జాప్యం

తుమ్మలూరు వద్ద హరితోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కెసిఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 19, (ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లా ప్రాణధాయకమైన పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం ఎప్పుడో పూర్తి అయ్యేదని, ఈ ప్రాజెక్టు పూర్తి కాకుండా కాంగ్రెసోళ్లే సుప్రీం కోర్టుకు వెళ్లడంతో జాప్యం జరిగిందని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకాన్ని కట్టి తీరుతామని,రాబోయే రోజుల్లోమహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సహితం నీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చా రు. మళ్లీ అధికారంలోకి మనమే వస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్‌అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మ లూర్ వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర

≫2

**ఈసారి పోడు రైతులకూ 'రైతుబంధు'** 26 నుంచి నిధులు విడుదల 3లో

రైతులకు నీటి కోసం ఎంత ఖర్చయినా పర్వాలేదు: సిఎం 7లో



## తెలంగాణ వర్సిటీ ఇన్‌ఛార్జ్ విసిగా నవీన్ మిట్టల్

### రేపో, మాపో ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ విశ్వవిద్యాలయం(టియూ) ఇన్‌ఛార్జ్ ఉపకులపతిగా సీనియర్ ఐఎఎస్ అధికారి నవీన్ మిట్టల్‌ను నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వం జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ దాచేపల్లి రవీందర్ గుప్తాను రెండేళ్ల క్రితం మే 24, 2021న నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ

≫2

### దశాబ్ది ఉత్సవాల సందర్భంగా

## ఉద్యోగులకు డిఎ పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్19:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఒక డిఎ మంజూరు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రకటిం చారు. ఈ మేరకు పింఛన్లు,ఉద్యోగుల మూలవేతనంపై 2.73శాతం డిఎ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. 2022 జనవరి నెల నుంచి పెరిగిన డిఎ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పెరిగిన డిఎ జూన్ నెల వేతనంతో

≫2

## అవినాష్ రెడ్డికి 'సుప్రీం' తాఖీదులు

### వివేకా హత్య కేసులో సునీతా రెడ్డి పిటిషన్‌పై విచారణ



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు తాఖీదులు జారీ చేసింది. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడాన్ని డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో సవాల్ చేయడం తెలిసిందే. సునీతా రెడ్డి పిటిషన్‌ను సోమవారం నాడు సుప్రీం కోర్టు విచారించి ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు వినిపించాలని ధర్మాసనం అవినాష్ రెడ్డికి నోటీ సులు జారీ చేసింది. సిబిఐకి కూడా దీనిపై నోటీసులు జారీ అయ్యాయి. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను జూలై మూడవ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుండగా వివేకా హత్య కేసు విచారణను సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు ప్రకారం జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాల్సి వుంది. ఈ కేసు విచారణను హైదరాబా ద్ సిబిఐ నిర్వహిస్తుండడం తెలిసిందే. ఇప్పటికే గడువు పెంచిన సుప్రీం కోర్టు చివరగా రెండు నెలల క్రితం దీనిపై జూన్ 30వ తేదీ డెడ్‌లైన్‌గా విధించడం తెలిసిందే. ఈ లోగా కేసు విచారణను పూర్తిచేసి ఛార్జిషీట్ కూడా దాఖలు చేయాల్సి వుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు ఇంకా 11 రోజులే మిగిలి వుంది. ఈ లోపు వివేకా హత్య కేసు విచారణను సిబిఐ ఎట్టి పరిస్థితుల్లో అయినా పూర్తి

≫2

## 22న ఇంటింటికి బిజెపి

### ఒకే రోజు 35లక్షల కుటుంబాలను కలవనున్న నేతలు

**రాష్ట్రస్థాయి నేతలంతా తమ నియోజకవర్గాల్లో ప్రజల వద్దకు..**

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనను పూర్తిచేసుకున్న నేపథ్యంలో బిజెపి ఈనెల 22న ఇంటింటికి బిజెపి పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. అందులో భాగంగా తెలంగాణలో ఒక్కరోజే 35 లక్షల కుటుంబాలను కలిసేలా కార్యాచరణ రూపొందించింది. పోలింగ్ బూత్ అధ్యక్షుడి మొదలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాలలో ప్రజలను కలవనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నాం 1గంటల వరకు ఇంటింటికి బిజెపి పేరుతో ప్రజలతో మమేకం కానుంది. రాష్ట్రంలో బిజెపికి 35 వేల పోలింగ్ బూత్ కమిటీలు ఉన్నాయి. ప్రతి పోలింగ్ కమిటీ అధ్యక్షుడు తమతమ పోలింగ్ కేంద్రం పరిధిలో ఈనెల 22న వంద కుటుంబాలను కలిసి నరేంద్రమోడి పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రజలకు కలిగిన మేలును వివరించనున్నారు. ఈ సందర్భంగా ప్రచురించి

≫2




# ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా హరితహారం కార్యక్రమం

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా భావించి ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా జూలై 3, 2015 సంవత్సరంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కోట్లాది మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనం ఫరిడ విల్లుతున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలో 9వ విడత హరితహారం కార్యక్రమం 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం ఒకే రోజు 6 లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకు లక్షలాది మొక్కలు నాటి భావితారాలకు అందివ్వాలని మంత్రి తెలిపారు. ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కేబుల్ బ్రిడ్జిను ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డిఈ మాసూద్, కార్పొరేటర్లు ఆకుల పద్మప్రకాష్, కోల మాలతి సపంత్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- జిల్లా వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ హరితోత్సవ వేడుకలు**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రగతితోపాటు పర్యావరణ పరిరక్షణకు సమ ప్రాదాన్యతనిస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా సిరిసిల్ల పట్టణంలోని రగుడు జంక్షన్ వద్ద తెలంగాణ హరితోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పవర్‌లూం టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతు బందు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణిలతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆకుపచ్చని హరితహారం ఆవశ్యకతను తెలిపేలా వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అదిక ప్రాదాన్యతనిస్తూ హరితహారం అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత ఎనిమిది విడతల్లో హరితహారంలో బాగంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో బాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడ తొమ్మిదో విడత హరితహారంలో అందరు బాగస్వామిలై మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటి పారుదల శాఖ భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం సంపద వనాలు అనే కార్యక్రమం ఈ రోజు ప్రారంబించిందని తెలిపారు. మన జిల్లాలో పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పార్కుల అభివృద్ధితో పాటు వెంకటాపూర్ సమీపంలో అర్బన్ ఫారెస్ట్ పార్కును ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పచ్చదనం భవిష్యత్ తరాలకు వరమని, ప్రకృతి సంపదను కాపాడడం ముఖ్యమని కలెక్టర్ పెర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా మాట్లాడుతూ తెలంగాణ హరితహారంతో భరతమాతకు మణిహారాన్ని అందించిన గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పాలనను సాగిస్తూ పర్యావరణాన్ని రక్షించే మంచి ఆలోచనలతో తెలంగాణను హరిత తెలంగాణగా మార్చే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా హరితహారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వృద్ధురాలిపై అత్యాచారం, హత్య కేసులో

# పదేళ్ల జైలు శిక్ష

మానకొండూర్, ప్రభాతవార్త : వృద్దురాలిపై అత్యాచారం, హత్య చేసి మృతికి కారణమైన నిందుతుడికి 14 సంవత్సరాల జైలు శిక్ష, పదివేల జరిమాన జిల్లా అదనపు జడ్జీ శ్రీవాణి విధించినట్లు సోమవారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మానకొండూర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన కాలువ రాజు అనే యువకుడు 2016లో ఇదే గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలిపై అత్యాచారం చేసి, బకెట్‌తో చితకబాది హత్య చేసిన ఘటనలో సీఐ కరుణాకర్‌రావు విచారణ చేపట్టగా, అప్పటి సీఐ కరుణాకర్‌రావు, స్థానిక మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ముగ్గురు సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు ఎదుట హాజరు పరచగా ముగ్గురు నిందితులకు ఏ1కాల్వ రాజు, (14సంవత్సరాలు), ఏ2కాల్వ శ్రీనివాస్, ఏ3కాల్వ కొమురయ్య(సంవత్సర కాలం)శిక్ష, జరిమానా విధిస్తున్నట్లు జిల్లా అదనపు జడ్జీ తెలిపారు. రాజు గతంలో మరో వృద్దురాలపై అత్యాచార కేసులో 10సంవత్సరాలు జైల్లోనే ఉన్నాడు. నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన కోర్టు కానిస్టేబుల్ గుడ్ల యాదగిరి, సిఎంఎస్ సతీస్‌రెడ్డిని రూరల్ ఏసిపి కర్ణాకర్‌రావు, సీఐ రాజ్‌కుమార్ అభినందించారు.

## పేద విద్యార్థుల సంక్షేమానికై ఉచిత కార్పోరేట్ విద్య

మొదటి పేజీ తరువాయి

ఇంటర్మీడియెట్‌లో చేరవచ్చు. కార్పోరేట్ విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే ఆయా కళాశాలల యాజమాన్యానికి చెల్లిస్తుంది. అందులో భాగంగా కార్పోరేట్ విద్యా పథకం పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనుంది. 2023-24 విద్యా సంవత్సరంలో కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాలంటే పదవ తరగతిలో 7 జిపిఎకు పైగా గ్రేడింగ్ సాధించాల్సి ఉంటుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు, నవోదయ, మోడల్, గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు ఈ పథకం కింద ధరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు తమ పూర్తి వివరాలు మీ సేవా కేంద్రాల్లోని టిఎస్ ఈ పాస్ పోర్టర్‌లోని ధరఖాస్తు పత్రంలో పొందుపరచాలి. అంతే కాకుండా 10వ తరగతి మెమో, కుల, ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు, ఈమెయిల్ ఐడి, సెల్ నెంబర్, పాస్ ఫోటో స్కాన్ చేసి ధరఖాస్తుకు అనుసంధానం చేయాలి. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన స్టడీ కండక్టు సర్టిఫికెట్‌లను జత చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రుల ఆదాయ ధృవపత్రాలను కూడా ధరఖాస్తులకు జత చేయాలి. పట్టణ ప్రాంతాల్లో ఉంటున్న వారికి ఏడాదికి రూ. 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న వారి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు మించకుండా ఉండాలి. ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలను సైతం జతపరచాలి. దివ్యాంగులు అంగవైకల్యానికి సంబంధించిన సదరం సర్టిఫికెట్‌ను జతచేయాలి. కార్పోరేట్ విద్యకు విద్యార్థుల ఎంపికలో రిజర్వేషన్లు పాటిస్తారు. పదవ తరగతిలో సాధించిన జిపిఎతో పాటు రిజర్వేషన్లు కూడా పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుంది. అనంతరం ఎంపికైన విద్యార్థుల వివరాలను కార్పోరేట్ కళాశాలలకు పంపుతారు. నిర్ణయించిన గడువులోగా ఎంపికైన విద్యార్థులు ఆయా కార్పోరేట్ కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులా, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కల్పించింది. ఉచితంగా విద్యార్థులు సౌకర్యాలను పొందుతున్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించి ఉజ్వల భవిష్యత్‌కు బాటులు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, నవోదయ, ఆదర్శ, గురుకుల పాఠశాలల్లో చదువుకుని 10వ తరగతిలో 7 జిపిఎకు పైగా సాధించిన పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యా సౌకర్యం కల్పిస్తుంది. ఈ అవకాశాన్ని వారి అదృష్టంగా చెప్పవచ్చు. కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీట్లు సాధించిన పేద విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలం గా ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమం టున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలు కూడా నెరవేరనున్నాయి.

## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాట్ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీసారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఎం.వాసుదేవరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి అగయ్య, ఐఎస్‌సి పార్టీ ప్రతినిధి మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మున్నూరుకాపు కార్పొరేషన్ సభ్యులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషకు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున మున్నూరుకాపు కార్పొరేషన్ కోసం వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 40 లక్షల మందికిపైగా ఉన్నారని, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని, అధికశాతం కూలీ చేసుకొని వ్యవసాయ జీవనాధారం చేస్తున్నారని ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఉన్నత విద్యను అభ్యసించలేదని విద్యా ఉపాది ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని అందుకోసం మున్నూరుకాపులకు కార్పొరేషన్ సరైన న్యాయం చేయాలని వారు అన్నారు. సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కాపుల అభివృద్ధి కోసం న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి రూ.5000 కోట్ల నిదులు కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో విద్యార్థుల కోసం హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీటి అంజయ్యపటేల్, డా. అరిగెల అశోక్‌కుమార్, అంగలి రాజన్న, వంగల రమేష్, చిట్ల రవీంధర్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే తరాలకు వనాలను అందించాలి

**-సుడాచైర్మన్ జివిఆర్, జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాబోయే తరాలకు సంపద వనాలను అందించాలని కరీంనగర్ సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఈదులగట్టపెల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద సంపద వనాల హరితోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించినప్పుడే భవిష్యత్ తరాలవారు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 204కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. గత పాలకుల పాలనలో వనరులల సంరక్షణ గురించి ఏనాడు పట్టించుకోలదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక హరితహారం కార్యక్రమంలో ప్రతి పల్లెలో మొక్కలు నాటడంతో పచ్చదనంతో పల్లెల్లో స్వాగతిస్తున్నాయని తెలిపారు. నాటిన ప్రతిమొక్కను సంరక్షణ తీసుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మూడు ఎకరాలల్లో సుమారుగా 2500మొక్కలు నాటేందుకు గుంతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పల్లెలో నర్సరీ కేంద్రాల వద్ద మొక్కలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, నీటి పారుదల శాఖ ఎస్ఈ శివకుమార్, నీటిపారుదల శాఖ ఇఇ నాగభూషణరావు, డీఆర్‌డీఓ శ్రీలత, అదనపు డిఆర్‌డిఓ సంధ్యారాణి, జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య, నీటిపారుదల శాఖ డీఈ సమ్మయ్య, సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, సరిత, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్‌రావు, ఎంపీఓ రాజేశ్వర్‌రావు, పారెస్టు అధికారి సరిత, ఏపీవో శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్యదర్శి స్వర్ణలత, టిఏ మమత, ఐకెపి ఏపిఎం సంతోష్, నిరంజన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, దండబోయిన శేఖర్, గుర్రం కిరణ్, శాతరాజు యాదగిరి, మహిళ సంఘాల సభ్యులు, ఉపాధిహామీ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇల్లు లేకుండా ఖాళీగా స్థలం ఉన్న నిరుపేదలకు ఇళ్లు కట్టుకోవడానికి 5లక్షలు ఇస్తామని, ఒకసారి మూడు లక్షలు ఇస్తామని ప్రకటనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను పలు మార్లు మాయ మాటలు చెబుతూ మోసం చేస్తుందని అన్నారు. గత నాలుగు నెలల క్రితం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డ్రా పద్ధతిన ఆగమేఘాల మద డబుల్ బెడ్ రూం ఇండ్లు సుమారు 500 వరకు ఎంపిక చేయడం జరిగిందని, కానీ డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్దకు వెళ్లి చూస్తే ఇప్పటి వరకు వర్క్ కూడా పూర్తి చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఉఆన్నరని అన్నారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లకు వాటర్ సౌకర్యం గానీ, కరెంట సౌకర్యం గానీ, డ్రైనేజీ సౌకర్యం గానీ ఏర్పాటు చేయకుండా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎంపిక చేయడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇవ్వకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇళ్లు లేకుండా ఖాళీగా స్థలం ఉండి, ఇళ్లు కట్టుకునే నిరుపేదలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10లక్షలు ఇచ్చి ఇండ్లు కటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదంపల్లి శ్రావణ్, నాయకులు నవీన్ తదితరులున్నారు.

# ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఆవరణలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ దేశంలో జోడో యాత్రను కొన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర చేరసుకుంటూ అన్ని రాష్ట్రాలను కలుపుకుపోయి బడుగు, బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారని, అలాగే రెండు సార్లు ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చిన ఆ పదవిని అన్ని రంగాలలో ముందుండే వ్యక్తికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు మన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసిన ఘనత రాహుల్ గాంధీకే దక్కిందని అన్నారు. అంతే గాకుండా మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికలలో రాహుల్ గాంధీ పాద యాత్ర ఎంతో దోహద పడిందని చెప్పక తప్పదని, ఎందుకంటే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్లి అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కార్యకర్తలు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి జగదీష్, సర్వర్, బొంకూరి అవినాష్, గన్నమనేని తిరుపతి రావు, తూముల మహేష్, వేముల రాజు, నాంసాని శ్రీనివాస్, గంగుల వెంకటేష్, ఖాజా, మేహరజ్, హకీం తదితరులున్నారు.

# అప్లికేషన్ పెట్టుకునే ప్రతి ఒక్క బిసిలకు లక్ష ఇవ్వాలి

## -- కారంగుల శ్రీనివాస్ డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:

బిసి బంధు అప్లికేషన్ పెట్టుకునే ప్రతి ఒక్క బిసిలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కారంగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఓదెల మండలంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ఓదెల మండలంలోని అన్ని గ్రామాల బిసిలు కొందరు కుల వృత్తులు నమ్ముకుని జీవించే కొన్ని కులాల వారికి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటన చేయడంతో అనేక మంది నిరుపేదలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దాదాపు ఓదెల



మండలంలో 6వేల కు పైగా అప్లికేషన్స్ వచ్చాయని పేర్కొన్నారు. వారందరికి కులం, ఆదాయం సర్టిఫికేట్ అవసరం ఉంది కానీ వారం రోజుల నుండి సైట్ పనిచేయడం లేదని జనాలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈనెల 20న ఆఖరి రోజు కావడంతో ప్రజలు అమోమయంలో ఉన్నారని వెంటనే వారికి కులం, నివాసం సర్టిఫికేట్ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కుల వృత్తులను నమ్ముకుని జీవించే అనేక చిన్న కులాలు ఉన్నాయని వారికి ఈ పథకం వర్తించేలా చూడాలని, అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు రుణం మంజూరు చేయాలని కోరారు. లేకపోతే రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

## - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న హరితోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విధిగా ఐదు మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రోజు రోజుకు పర్యావరణం కలుషితమవుతుందని, పెద్ద ఎత్తున మొక్కలు పెంచడం ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు రామలక్ష్మి, భాస్కర్, కానిస్టేబుల్‌ల్లు అనూష, శ్రీలత, ఇమ్రోజ్, గట్టయ్య, కనకయ్య, మల్లేష్ తదితరులున్నారు.



# ప్రతీ పౌరుడు ముందుండి మొక్కలు నాటాలి

## - సిఐ కర్రె జగదీష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రతీ పౌరుడు ముందుండి మొక్కలను తన వంతు బాధ్యతగా నాటాలని సిఐ కర్రె జగదీష్ అన్నారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో సోమవారం నాడు సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో సిఐ జగదీష్ సిబ్బందితో మొక్కలను నాటారు. శాస్త్రీయ పద్ధతిలో మొక్కలు నాటిన తరువాత నీళ్ల పోశారు. సుల్తానాబాద సర్కిల్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతీ పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్ఐలు విజయేందర్, వినీత్, అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో జన హృదయ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జమ్మి కుంటలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో నేతలు గంగాడి రాజిరెడ్డి, వీరయ్య, మధుకర్ రెడ్డి, వెంకన్న, అనిల్, ఒడ్డేపల్లి కొమురయ్యతో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# పచ్చదనంతో తెలంగాణ సస్యశ్యామలం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న హరితహారంతో తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో సస్యశ్యామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సుద్దాల గ్రామంలో డి 86 కాలువ గట్టుపైన సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. మొక్కలను నాటి ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని, తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, పురం ప్రేమ్ చందర్ రావు, ధీకొండ భూమేష్, సర్పంచ్ కాసర్ల అంజలి, ఎంపిటిసి నిర్మల ఓదెలు, రాజు, బొంకూరి అయిలయ్య, శ్రీనివాస రావు, ప్రశాంత్, బోయిని ముత్యాలు, సదయ్య, శ్రీనివాస్, సతీష్, కిషన్ రావు, పోచాలు, గ్రామ పాలక వర్గం, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

- కన్ఫ్యూషియస్

## బాల్యం బందీ ఇంకెన్నాళ్లు?


చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని స్థిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చే ముందే అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. ఇక చట్టాలు చేసేటప్పుడు మరింత లోతుగా ఆలోచించి అధ్యయనం చేసి రూపొందించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలనే కాదు చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. సవరణలకు అంతేలేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. కానీ ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. చట్టాలు, నిబంధనలు రూపొందించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఈ పరిస్థితి ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా బాలకార్మిక వ్యవస్థను అంతకంతకు పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఐక్యరాజ్యసమితి బాలలనిధి (యునిసెఫ్) లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2020 నాటికి దాదాపు పదిహేడు కోట్లమంది బాలకార్మికులున్నట్లు అంచనా వేసింది. కొవిడ్ విజృంభణ తర్వాత అది మరింత పెరిగిందనే చెప్పొచ్చు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఎప్పటికప్పుడు పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నది. ఐఎల్ఓలో మొత్తం 187 సభ్యదేశాలున్నాయి. గత యేడాది దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో జరిగిన ఐఎల్ఓ ఐదో ప్రపంచ సదస్సులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానానికి ఆమోదం తెలిపాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా చూసినా భారత్‌లో పరిశీలించినా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణలో త్రికరణశుద్ధి కన్పించకపోవడంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. ఫలితంగా ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలబాలికల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని భారత్‌లో అటు రాష్ట్రాల పాలకులతో పాటు కేంద్ర పాలకులు పదేపదే ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదోరాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. నేటి బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39'ఇ' అధికరణ కూడా బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న చిన్నపిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగనిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. అంతేకాదుప్రమాదాలకు అవకాశంఉన్న పరిశ్రమలు, గనులువంటిప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. అయినా అంతగా ప్రయోజనం చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేలసంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగానే ప్రకటించారు. అవికూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికులవ్యవస్థ నిషేధాన్ని అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చింది. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. ఒక్కవిషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమపిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితి అనేది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదలిపెట్టి చట్టాలుచేస్తున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం అంటూ కాలం గడుపుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.




లాంగ్‌ఫెలో

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

## ప్రజావాక్కు



### పోలవరంపై దృష్టి సారించండి

ఆంధ్రుల జీవనాడిగా పేరొంది జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది, విభజనపరంగా రూపుదాల్చి ఎనిమిదేళ్లు గడిచినా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనం. విభజన పర్వంలో ఎపికి కేంద్రం ఇచ్చిన వరాలలో చెప్పుకోదగ్గది పోలవరం మాత్రమే. అయినా ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేందుకు కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టు పూర్తవడంలో జాప్యంఅవుతోంది. మళ్లీ ఇటీవల ప్రాజెక్టు ఎత్తుపై, మార్పులపై, ఎగువ కాపర్ డ్యాంపై చర్చలు మొదలయ్యాయి. మరోపక్క తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలకు కొదవ లేదు. ఆఖరికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకంస్థాయి చర్చను తీసుకురావడం దురదృష్టకరం. రకరకాల కారణాలతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతోంది. ప్రధాన డ్యాంతోపాటు ఎడమకాలువ, ఇతరపనుల్లో జాప్యం జరుగుతోంది. నిర్మాణం ఆలస్యమయ్యే కొద్దీ ధరల భారం పెరుగుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంశోచనీయం. ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు యధేచ్ఛగా ఫీజులదందా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బకాయిలు ఎందుకు పెరుగుతున్నాయి?

రాష్ట్ర ఆదాయం బాగుందని జిఎస్టీ వసూళ్లు పెరిగాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. అదే నిజమైతే దాదాపు అన్ని శాఖల్లోనూ బకాయిలు ఎందుకు పేరుకుపోతున్నాయి? ఉద్యోగుల జీత భత్యాలు చెల్లింపులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి? గ్రామ పంచాయతీ నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు మళ్లించారు? రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు విరుద్ధమైన గణాంకాలను కాగ్ నివేదికలు వెల్లడిస్తుంటే మంత్రిగారి ప్రకటనలకు విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### భద్రతా మండలి ప్రక్షాళన

ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమేశాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించివాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణు ఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్యదేశాలు కూడా ఉంటాయి. వాటికి వీటో అధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించిన ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ బ్రెజిల్ దేశాలు జి-4కూటమిగా ఏర్పడ్డాయి. వీటిచేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి. భద్రతా మండలిని విస్తరింపచేసి జి-4 కూటమి వంటి దేశాలను శాశ్వత దేశాలుగా చేర్చుకొని తీర్మానాల మెజారిటీని 2/3వంతుఉండేలా చూడాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాక్స్ ఉద్యోగాలని క్రమబద్ధీకరించండి!

ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించి ఆదుకోవాల్సిందిగా సదరు ఉద్యోగులు కోరుతున్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా ప్రతి నెలనెల నిరంతరం సుమారు రెండులక్షల50వేల కుటుంబాలకు సేవలుఅందిస్తున్నారు. వంద శాతంకేంద్రప్రభుత్వ నిధులతో నడుస్తుంది. 2014లోనే జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వీరిని రెగ్యులర్ చేసుకోవచ్చని రాష్ట్రాలకు నిరభ్యంతర పత్రం జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రెగ్యులర్ చేస్తే 400 మంది వరకు అయ్యే అవకాశం ఉంటుంది.

-టేకి సురేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉపాధి కల్పించకుండా ఉచితాలెందుకు?

*యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్స రాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండాపోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది.*



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెమోక్రసీ నుంచి ఫ్లూటోక్రసీ వైపుగా భారత్ వెళుతున్నందున పాలకులు ప్రజలకు ఏమి ఇవ్వాలో దిక్కుతోచక ఉచితాలే శరణ్యమైనాయి. స్వావలంబన దిశగా నడవాల్సిన దేశ ప్రజలు ఉచితాల కోసం ఎగబడి ఈ దేశ పాలకులను ఎన్నుకోవలసిన దౌర్భాగ్యపరిస్థితి ఏర్పడింది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, తగినంత మోతాదులో అందిస్తే మానవ వనరులను అభివృద్ధిపరిస్తే దీనిపై ప్రభుత్వ వ్యయం బాగా పెరిగితే ఉద్యోగితను పెంపొందించి వస్తు వసేలు ఉత్పత్తి అధికంగా జరిగినప్పుడు ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. నేడు మనదేశంలో స్థూలజాతీయ ఉత్పత్తిలో ఆరోగ్యంపై 1.15 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతున్నది. దీనిని 2.5 శాతానికి పెంచగలిగితే ఆ మేరకు ఆరోగ్యంపైన ప్రభుత్వ పెట్టుబడులు ఉంటే ఆరోగ్యంగా ప్రజలు ఉండగలరు. అదే విధంగా విద్యపై నేడు ప్రభుత్వం 3.1 శాతం మాత్రమే స్థూల జాతీయోత్పత్తిలో నిధులు కేటాయిస్తున్నారు. దీనిని ఆరు శాతానికి పెంచగలిగితే మానవ వనరుల అభివృద్ధి గణనీయంగా పెరిగి ఉద్యోగిత ఉత్పత్తులు అధికంగా జరగడం వలన ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. విద్య, వైద్య రంగాలపై పెట్టుబడుల వలన మానవ వనరుల అభివృద్ధే కాకుండా ఉద్యోగాలు, ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. అప్పుడు ఉచితాల కోసం ఎవరు ఎదురుచూడరు. ఆర్థిక వ్యవస్థకు మరొకవైపు పారిశ్రామిక రంగం ఎంతో ముఖ్యం. ఒకప్పుడు ప్రపంచ దేశాలన్నీ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి భారీగా చేసి పారిశ్రామిక రంగాన్ని వేగంగా అభివృద్ధి పరిచినందున అగ్రగామి దేశాలుగా ఆవిర్భవించాయి. నేడు మన దేశం వివిధ దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులు, యంత్రాలు, యంత్రపరికరాలు ఎలక్ట్రిక్ వస్తువులు తదితర వాటిని యేటా 90వేల కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకుంటున్నాం. వీటిని దేశంలోని ప్రభుత్వ పెట్టుబడులతో మన యువత సాంకేతిక నైపుణ్యంతో ఉత్పత్తి చేయగలిగితే ఆ మేరకు దేశ ఆదాయాలు అనగా 90వేల కోట్ల డాలర్లు యేటా మిగులుతాయి. యువత కూడా ఉపాధి పొందుతుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో యువత పారిశ్రామిక రంగ అభివృద్ధికి పాటుపడుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 2047 నాటికి 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మనదేశం ఉంటుంది. ఈ విధంగా యువతను ఉపయోగించుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే దేశం పారిశ్రామికీకరణ జరగడమే కాకుండా నిరుద్యోగం పోయి, ఆదాయం పెరిగి ప్రభుత్వాలకు టాక్స్‌ల రూపంలో ఆదాయాలు కూడా పెరుగు తాయి. దీనికి భిన్నంగా మన యువత ఐటి రంగంవైపు పరుగులు తీస్తున్నది. దీనికి కారణం టెక్ కంపెనీలు ప్రపంచాన్ని ఏలుతు న్నాయి. ఆ దేశం ఈ దేశం అని ఆధిపత్యం చెప్పుకునే రోజులు పోయాయి. సాంకేతిక పరిజ్ఞానాధిపతులు రాజ్యాలకు అధిప తులు అంటే ఆశ్చర్యమే లేదు. ఉదాహరణకు ఐదు టెక్ కంపెనీల సంపద విలువ 4100 బిలియన్ డాలర్లు. ఇది దేనికి సమానం అంటే ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ స్థూల జాతీయోత్పత్తికి కన్నా కొంత ఎక్కువనే చెప్పాలి. వాటి సంపద అంటే డేటా, దాని ఉపయోగం. డేటానే వాటి ముడిసరుకు అదే నేడు ప్రపంచ దేశాలను పాలిస్తున్నది, శాసి స్తున్నది. ప్రపంచ దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలైన సిఈఒలు కూడా మానవారే. విదేశీ విశ్వవిద్యాలయాల్లో లక్షల కోట్లు ఖర్చు పెట్టి చదువుతున్నది మనవారే. లక్షల కొలది ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలలో స్థిరపడిపోతున్నది




మానవాళ్లే. ఈ విధంగా మనం మానవ వనరులు ఈ దేశానికి ఉపయోగపడే విధంగా లేకుండా భారతదేశ సంపదను వృధా చేస్తున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటున్నాం. ఆనాడు వలస పాలనలో జరిగిన ఎకనామిక్‌డ్రైన్ కన్నా నేడు జరుగుతున్న బ్రెయిన్ డ్రైవ్ అధికంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రిటిష్ వలస పాలనలో ఎకనామిక్ డ్రైన్ వలన అన్ని రకాలుగా వెనుకబడిపోయిందని మనకు తెలిసింది. ఇప్పుడు మానవ వనరుల ద్వారా మనదేశాభి వృద్ధి జరగవలసిన పరిస్థితులలో మన మానవ వనరులు వలస బాట పట్టడం శోచనీయం. ఉద్యోగాలు లేక నేడు వలసబాటలో దేశ యువత పరుగులు పెడుతున్నారు. వలస పాలన నుంచి మన పాలన వచ్చిందని సంబరపడినా మన బతుకులు బాగు పడతాయని భావించడం జరిగింది. ఇప్పుడు ఉపాధి కోసం ఉద్యోగిత కోసం వలసపోవడం దేశ ప్రజలకు తప్పనిసరిగా మారింది. లక్షల కొలది ప్రజలు ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. విదేశాలలో స్థిరపడిపోతున్నారు. ఇది ఈ దేశానికి నేడు పట్టిన అధోగతి. 2011 నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వాన్ని వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో కావాల్సిన విద్యాసౌకర్యాలు లేక విదేశీ విద్యకు పరుగులెత్తడం వాళ్లు అక్కడే స్థిరపడిపోవడం కూడా దేశానికి జరుగుతున్న మరొకనష్టం. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ మేరకు ఈ దేశ ఆదాయం ఎటుపోతుందో గమనించగలరు. విదేశాలలో ఎక్కువగా ఉద్యోగాలు, ఆదాయాలు లభించడం వలన బ్రెయిన్ డ్రెయిన్ జరుగుతున్నది. ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ గిగ్ ఎకనామీగా అంటే ఫలానా పనికి ఇంత డబ్బు అని పనులు గుత్తకు ఇవ్వడం జరుగుతున్నది. ఉపాధి అవకాశాలు కాని జీతభత్యాలు గాని పర్మినెంట్ లేనందు వలన వాటికి చట్ట బద్ధత లేనందున ఇంకా ఇక్కడ పని చేసుకుంటే ఏముంది అనే ధోరణిలా వలస బాటలో దేశ పౌరులు ఉండడం శోచనీయం. 2021 నుంచి 77 లక్షల మంది గిగ్గ వర్కర్స్ ఈ దేశంలో ఉన్నారు. ప్రస్తుతం దేశంలో 17 కోట్లమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని ఒక అంచనా. యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్సరాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండా పోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది. సామ్యవాద తరహా సమాజం అని చెప్పుకునే భారతదేశంలో నిరుద్యోగం ఇంత ప్రబలంగా ఉండడం ప్రజల దగ్గర ఆదాయాలు లేకుండా పోవడం వారు ఉచితాల వైపు ఆశించడం ప్రజా నాయకులు ప్రజలను ఉచితాల వైపు మరలించడం దయనీయ పరిస్థితి. ఉచితాల కోసం ఓట్లు? దేశం ఆర్థిక అభివృద్ధి ఎవరికి అవసరం లేదా? ముఖ్యంగా సమ్మిళిత వృద్ధిని, ప్రజల స్వయం సమృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టలేవా? ప్రభుత్వాలు ఓట్ల కోసం నగదు బదలీలపై దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధి పథకాలన్నీ కనుమరుగైపోతున్నాయి. ప్రజలు ఉచితాలతో ఆత్మగౌరవం లేకుండా స్వయం ఉపాధి సంపాదన పనిపాట లేకుండా బతకాలని అనుకుంటారా? ఆర్థిక అభివృద్ధి లేకుండా ఆదాయాలు, పన్నులు లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు లేకుండా ప్రభుత్వాలు మాత్రం ఉచితాలకోసం అయ్యే వ్యయం ఎక్కడ నుంచి తేగలవు. ఎలా ఈ ఉచితాలను కొనసాగించగలవు? ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిపోతే ఆ తరువాత దేశ ఆర్థిక పరిస్థితి దేశ భవిష్యత్తును ఎవరు కాపాడగలరు? ●

# బిసిలను ప్రసన్నం చేసుకుంటేనే అధికారం!

దండ్రు కుమారస్వామి

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ పార్టీలు అధికారం నిలబెట్టుకోవడానికి బిసిలను ప్రసన్నం చేసుకోవాలని భావిస్తూ ఉన్నాయి. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను బిసిల కోసం తీసుకుని వచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని తీసుకుని రాబోతున్నట్లు బిఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే హింట్ ఇచ్చేసింది. ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడంతో ఇక్కడి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక ఓటర్లున్న బిసిలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. సగానికిపైగా ఓటర్లు బిసిలే కావడంతో అధికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు బిసి నినాదాన్ని ఎత్తుకున్నాయి. బిఆర్ఎస్ బిసిల కోసం భారీగా నిధులు కేటాయిస్తూ ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసింది. బిసి కులాలకు చెందిన 11 ఫెడరేషన్లతోపాటు ఎంబిసిలోని 30 కులాలకు చెందిన ఒక్కొక్కరికి సబ్సిడీపై లక్ష రూపాయల రుణం ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. దీనికోసం రూ.2వేల కోట్లుకేటాయించినట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇప్పటిదాకా ప్రభుత్వం తరపున ఎలాంటి లబ్ధిపొందని బిసిలకు ఈ రుణాలు పొందే అవకాశం ఉంది. పైగా లక్ష రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం కూడా లేదని ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.99 కోట్ల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.61 కోట్ల ఓటర్లు బిసిలే ఉన్నారు. బిసి జనాభా 54 శాతం ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఏపార్టీ గెలవాలన్నా బిసిల ఓట్లే కీలకం కానున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే అన్నిపార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తెలంగాణలో సత్తా చాటాలని అనుకుంటున్న బిజెపి కూడా పలు విషయాలపై దృష్టి పెట్టింది. బిజెపి ఏకంగా బిసి డిక్లరేషన్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో బిసి కమిషన్కు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, బిసి జనాభా ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని ప్రకటించింది. విదేశాల్లో చదువుకునే స్టూడెంట్స్ అందరికీ పరిమితి లేకుండా ఆర్థిక



సహాయం అందిస్తామని తెలిపింది. నామినేటెడ్ పదవుల్లో బిసిలకు పెద్దపీట వేస్తామని, ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బిసిల్లోని చిన్నకులాలకు ప్రాధాన్యత ఇస్తామని డిక్లరేషన్‌లో బిజెపి పేర్కొనడం విశేషం. గత ఎన్నికల్లో బిసి ఓటర్లే బిఆర్ఎస్‌కు అండగా నిలిచారు. వారిని ఆకర్షించడానికి తమవైపు తిప్పుకోవడానికి బిజెపి చేసిన ప్రయత్నం సక్సెస్ అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణను తెచ్చిందే తామని చెప్పుకునే కాంగ్రెస్ బిసి ఓట్లను సంపాదించాలనే పనిలో పడింది. నల్గొండలో బిసిల సదస్సు ఏర్పాటు చేస్తామని పార్టీ సీనియర్ లీడర్ ప్రియాంక గాంధీచేతుల మీదుగా బిసి డిక్లరేషన్ ప్రకటిస్తామని పార్టీ ఎంపి ఇప్పటికే చెప్పారు. బిసి డిక్లరేషన్‌లో రాష్ట్రంలోని బిసిలను తమవైపు తిప్పుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్టీలన్నీ సామాజిక వర్గాల వారీగా ఓట్లను సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకబడిన వర్గాల మద్దతు తమదేనని వైసీపీ గర్వంగా చెబుతూ ఉంది. 2019 ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలను సాధించడానికి ఆ వర్గమే కారణం. ఇప్పటికే వైసీపీ చీఫ్, సిఎం జగన్‌మోహన్ రెడ్డి, జయహో బిసి ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఎపి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యంపై ఫోకస్ పెట్టారు. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలంటే బిసిలు కీలకమని జగన్మోహన్ రెడ్డి భావిస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా బిసిల ఓటు బ్యాంకును కోల్పోవడానికి సిద్ధంగా అయితే లేదు. గత ఎన్నికల్లో వారి ఓటుబ్యాంకు కోల్పోయిన టిడిపి ఈ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటాలని అనుకుంటూ ఉంది. బిసిలకు కేవలం హామీలు ఇచ్చి మోసం చేయాలని అనుకుంటే సరిపోదు. రాజ్యాధికారంలో బిసిలను భాగస్వామ్యం చేయాలి. బిసిలకు సీట్లు ఇస్తేనే ఏ పార్టీ అయినా మనుగడ సాధించగలదు. ఆ విధంగా ముందుకు వస్తేనే ఏపార్టీకి అయినా బిసిలు భవిష్యత్తును ఇవ్వగలరు. కేవలం ఎన్నికల ముందు గొప్ప గొప్ప హామీలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం ప్రతి ఒక్కపార్టీ చేసేదే. స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి బిసిలను అదే విధంగా మోసం చేస్తూనే ఉన్నారు. బిసిలు మోసపోతూ ఉన్నారు. పల్లకీ మోయడానికి వారు పరిమితమయ్యారని అర్థంఅవుతూనే ఉంది. ఈ ఎన్నికల్లో అయినా బిసిలకు అందుకు తగ్గట్టుగా సీట్లుఇస్తారని, ఆయాస్థానాల్లో ప్రజాప్రతినిధులుగా బిసిలేఉంటారని ఆశిద్దాం. ●

# దయనీయ స్థితిలో శరణార్థులు!

బుర్ర మధుసూదన్ రెడ్డి

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్నా బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ స్వస్థలాలు వదిలి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా, అమానవీయంగా జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు, ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడంలాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మూలంగా నేటికీ 8.2 మిలియన్ల శరణార్థులు పలు పొరుగు దేశాలకు వలస వెళ్లడం విచారకరం. ఇలాంటి శరణార్థులు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం, కనీస అవసరాలు లాంటి వసతులకు బహు దూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి యేటా 20జూన్ రోజున ప్రపంచ శరణార్థుల దినం పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మానవ హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ (ఐరాస శరణార్థుల ఏజెన్సీ) ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణరక్షణ జీవన ప్రమాణాల పెంపుదల విద్యావసతుల సహానుభూతితో కల్పిస్తూ వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రపంచశరణార్థుల దినం 2023నినాదంగా ఇంటికి దూరంగా మరో గృహం అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శరణార్థుల పిల్లలకు సరైన విద్యావసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం



జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్యశిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యలపట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం జరగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. శరణార్థులను దేశ, ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటివి కల్పించాలి. భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947 దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు, 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్యా శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. భారతదేశ పునాదులు కలిగిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు లాంటి వారిని కూడా శరణార్థులుగా భావిస్తున్నారు. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్లకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మనదేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో11.3 మిలియన్ల బంగ్లాదేశ్ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి యేటా ఐదువేల మంది హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950 - 2020 మధ్యకాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు, ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం అఫ్ఘానిస్థాన్ హిందూ, సిక్కులు, భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020-2050 మధ్యకాలంలో యేడాదికి 6.9మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమవలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల యమన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగుదేశాల నుంచి అక్రమవలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సిటిజన్ అమెండ్మెంట్ యాక్ట్ సిఏఏ కూడా విదేశీ అక్రమవలసలను అరికట్టలేకపోయిందని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చి ఇరుగుపొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, మయన్మార్ లాంటి దేశాల నుంచి అక్రమ వలసలను నిర్దాక్షిణ్యంగా అరికట్టని యెడల భారత దేశంలో జనాభా విస్ఫోటనం జరిగి పేదరికం, అశాంతి పెరుగుతాయని గమనించాలి. ●

జగిత్యాల వార్త

## చౌకగా ఆర్టీసి లాజిస్టిక్స్ సేవలు

### జగిత్యాల డిపో మేనేజర్ నరసప్ప

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



చౌకగా ఆర్టీసి కార్గో లాజిస్టిక్ సేవలు లభించడం కారణంగా సామాన్య మధ్య తరగతి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని జగిత్యాల డిపో మేనేజర్ నరసప్ప అన్నారు.టిఎస్ ఆర్టీసి లాజిస్టిక్స్ ప్రారంభించి నేటికి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సోమవారం జగిత్యాల డిఎం నరసప్ప ఆధ్వర్యంలో డిపో,కార్గో సిబ్బంది ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఇందులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్,బుకింగ్ స్టాఫ్ వాసు,ట్రాఫిక్ సూపర్వైజర్ విజయలక్ష్మి,ఎంఎఫ్ కవిత పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేద్దాం

### నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక హోటల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ త్వరలోనే జనసేన పవనన్న ప్రజాబాట కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యకర్తలతో మమేకమై పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ పల్లెపల్లెనా జనసేన జెండా నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు.జనసేన బలోపేతానికి ప్రతి ఒక్కరు నిరంతర కృషి చేయాలని జనార్ధన్ కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము,ఉపాధ్యాక్షులు లక్ష్మణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శనిగారపు రాకేష్,సెక్రటరీ గొడుగు శ్రీనివాస్,కిరణ్‌సింగ్,తాటిపల్లి అజయ్,గౌతమ్,కొంగరి శివకుమార్,గంగాధర్,వద్లురి హరీష్,రాయికల్ మండలం కాసవేని మల్లికార్జున బాబు,బొద్దుల శివ కుమార్‌బాబు, వీర, మహిళ విభాగం మోగులోజి విజయ,స్వప్న,పద్మ,శ్రావణి,గీత,కోరుట్ల నాయకులు అజయ్‌కుమార్ ఉన్నారు.

## జగిత్యాల ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ సిఐ నటేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నటేష్ సోమ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది.

# అధికారుల నిర్లక్ష్యమే కృత్రిమ కాలువ నిర్మాణం

**-రోడ్లపై బైఠాయించిన రైతులు**

**-రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం**

**-వరద కాలువ నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**-వర్షానికి కొట్టుకుపోయిన కాలువ కట్ట**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామస్థులు, రైతులు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నాను సోమవారం నిర్వహించారు. ఇట్టి ధర్నా స్థలానికి ఆర్డీఒ, ఎమ్మార్వోలు రావాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. రైతుల ధర్నాతో రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ పోలీస్ బృందంతో అక్కడికి వెళ్ళి రైతులకు నచ్చజెప్పడంతో ధర్నా విరమింపజేశారు. అనంతరం గ్రామస్థులు, రైతులు గ్రామ రైతుల భూములు ఎస్సారెస్పి ఫండ్ ఫ్లో కెనాల్(వరదకాలువ)కు సేకరించగా మిగిలిన భూమిని జగ్గాసాగర్ గ్రామ రైతులకు ఇపి ఎంచి, వరద కాలువకు శాశ్వత పరిష్కారం కోసం సైఫాన్ నిర్మించడం గురించి ఆర్డీఒ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ రైతులు మాట్లాడుతూ గత 18సం.ల కింద వరద కాలువ నిర్మాణంకై గ్రామ రైతులు భూములు ఇవ్వగా ప్రస్తుతం వరద కాలువకు వాడుకగా ఉన్నటువంటి భూమి జగ్గాసాగర్ గ్రామానికి చెందుతుందని, కానీ పక్క గ్రామమైన రామలచ్చక్కపేట గ్రామస్థులు అక్రమంగా చదును చేసుకుంటూ వస్తున్నారాని, అవి ఒకప్పుడు మా పట్టా భూములు సమాజ ఉపయోగం కోసం ఇచ్చారాని కాబట్టి వరద కాలువకు వాడుకగా కట్టపై ఉన్న భూములు మాకే చెందాలని తెలిపారు. రామలచ్చక్కపేట గ్రామస్థులు అక్రమ కట్టడాలను కడుతున్నారాని, జగ్గాసాగర్ గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారాని వరద కాలువ 40 కి.మీ దగగర జగ్గాసాగర్ చెరువు నిండడానికి చెర్లవాగు ఉందని అట్టి చెర్లవాగు నీరు జగ్గాసాగర్ గ్రామచెరువులోకి నీరు రావడానికి వరదకాలువ పైన (కృత్రిమ కాలువ)నీటి వంతెన నిర్మాణం చేశారాని, కానీ ఇక్కడ జగ్గాసాగర్ గ్రామాన్ని దృష్టిలో ఉంచుకుని సైఫాన్ నిర్మాణం చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంగా ముందు చూపు లేకుండా (కృత్రిమ కాలువ) నీటి వంతెన నిర్మాణం జరిగిందని, పైగ వాగు లోతు కంటే ఒక మీటరు ఎత్తులో (కృత్రిమ కాలువ) నీటి వంతెనను కట్టారాని, వీటన్నింటి వైఫల్యాల కారణంగా చెర్లవాగులో నీరు పట్టక కట్టతెగిపోయి చివరికి పోయిన సంవత్సరం గండి పడిందని, రెండు సం.లుగా అధికారులు చోద్యం చూస్తున్నారాని గత సంవత్సరం 20 ఎకరాలు, ఈ సంవత్సరం 50 ఎకరాలు కోతకు గురైందని, రానున్న వర్షాకాలంలో 100 ఎకరాలు కోతకు



గురయ్యే అవకాశం ఉందని, తద్వారా జగ్గాసాగర్ గ్రామానికి తాగు-సాగు నీరు అందక గ్రామం అల్లాడిపోయే ప్రమాదముందని, కావున ఇట్టి రెండు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా వరద కాలువకు సైఫాన్ నిర్మాణం చేసి ఎస్సారెస్పికి పోగా మిగిలిన భూమిని జగ్గాసాగర్ గ్రామానికి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్నేహితునికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఎస్ఎస్‌సి-2009 ఫౌండేషన్ తరుపున ఆకుల వినోద్ మిత్రబృందం ఆర్థికంగా చేయూత నిచ్చింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ పూర్వ విద్యార్థి(2009) ఆకుల వినోద్‌కుమార్,అతని తండ్రి ఇరువురు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో,వారితోటి విద్యార్థులు స్నేహితులకు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారాన్ని మిత్రులందరికీ చేరవేసి రూ.20200/-లను లొత్తునూర్ గ్రామంలో నివాసం ఉంటున్న స్నేహితునికి అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో తరాల్ల అతిక్,కుశనపెల్లి రాజేంధర్,కొండవేని రాజుకుమార్,వేల్పుల రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎఐసిసి మాజీ అధ్యక్షుడు బావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు అందరి సమక్షంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పండ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరుగు మురళిగౌడ్,అనుమాల మంజుల,మండల యూత్ విభాగం అధ్యక్షుడు పుదరి రమేష్,గుండాటి సందీప్‌రెడ్డి,బైరం రెడ్డి,కొత్త హరీష్,దుంపేట సత్యం,గోళ్ల తిరుపతి,బండెల ఉదయ్,మేరుగు నరేష్,కుశ లక్ష్మణ్,దవుల శశి,జనార్ధన్,దుర్గయ్య,లక్ష్మణ్,మల్లేష్,రాకేష్,నరేష్,రాజేంధర్,అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరితహారం దినోత్సవ వేడుకలు

సైదాపూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవరణ దశాద్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితహారం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మ్యాకల శిరీష - ముకుందరెడ్డి అధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన ఆమె మాట్లాడుతూ... మొక్కలను విరివిగా పెంచడం వల్ల వాతావరణ సమతౌల్యత ఏర్పడి వర్షాలు అధికంగా కురుస్తాయన్నారు. అడవులను పెంచడం వల్ల వాతావరణం చల్లబడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు హరితహారం పేరుతో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాషబోయిన రవీందర్, కార్యదర్శి జయరాజ్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా జుబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే విష్ణు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నాయకులు హర్కర వేణుగోపాల్, నిరంజన్‌లు పాల్గొన్నారు. కాగా గోషామహల్ జాంబాగ్ డివిజన్‌లో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కేక్ కట్ చేసి చిన్నపిల్లలకు తినిపించారు. అదేవిధంగా టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిన్నటి త్యాగలకు వారసుడు, రేపటి భారతావనికి ఆశాజ్యోతి అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ పాలనలో అవినీతిపరులకు జైలు ఖాయం

### బండి సంజయ్‌పై మాజీ ఎంపి పొన్నం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశంలోని మోడి పాలనలో అవినీతి పరులు జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

బండి సంజయ్‌కి ఎవరో హైప్ ఇవ్వాల్సిన అవసరం లేదని, బిజెపిలో ఎవరి ప్రాధాన్యత వారిదే అన్నారు. బండి సంజయ్ పాదయాత్రలతో బిఆర్ఎస్, దాని బి టీం కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ చీకటి ఒప్పందం జగమెరిగిన రహస్యమే అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచే ఎమ్మెల్యేలు చివరికు వెళ్లేది బిఆర్ఎస్‌కే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బిఆర్ఎస్‌కు ఓటేసినట్లే అన్నారు.

### యూనిఫామ్ సివిల్ కోడ్‌తో మరింత పటిష్టంగా దేశం: గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం భారతదేశానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ కోడ్ అవసరం అని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. యునిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకతపై లా కమిషన్ చర్చను ప్రారంభించిందన్నారు. భారతదేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చే వారందరూ యుసిసికి అనుకూలంగా ఉండాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకట విడుదల చేశారు. వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన చట్టం చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం పార్లమెంటు ఆదేశించిందని పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ కలిగి ఉండటం వల్ల కేసులు త్వరగా పరిష్కరించడానికి, న్యాయాన్ని అందించడానికి సహాయం చేస్తుందన్నారు. భారతదేశంలో యునిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు ఇవ్వడానికి బలమైన కారణం ఉందని, మతపరమైన విధేయతతో సంబంధం లేకుండా భారతీయులందరూ దీనికి మద్దతు ఇవ్వాలన్నారు.

## కాశీం, విమలక్క, సంధ్యపై ఉపా కేసులు ఎత్తివేయాలి

### కాలంచెల్లిన దేశద్రోహ చట్టాలను ఎత్తివేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యలపై పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన దేశద్రోహ చట్టం ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపా కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. తాడ్వాయి పరిధిలో ప్రొఫెసర్ హరగోపాల్ సహా పలువురిపై ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) దేశ ద్రోహ కేసులను ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఉపసంహరించడం అభినందనీయమని కూనంనేని లేఖలో పేర్కొన్నారు.

పౌరసమాజం నుంచి వచ్చిన స్పందనను పరిగణనలోకి తీసుకొని స్వయంగా పరిశీలించి కేసు ఉపసంహారణకు చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. అయితే తాడ్వాయిలో 152 మందిపై ఉపా, దేశద్రోహం కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహ ఆరుగురిపైనే కేసును ఉపసంహారించుకున్నట్టు పోలీసులు ప్రకటించారు. కానీ ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యపై కేసులు ఉపసంహారించబడలేదని లేఖలో పేర్కొన్నారు. వీరంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ కాశీం తెలంగాణ ఉద్యమంలో తన ఉపన్యాసాలు, రచనలతో చైతన్యపరిచారని తెలిపారు. కాశీం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. కాబట్టి వారిపై ఉన్న ఉపా కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా 22న సంచలనం సృష్టిద్దాం

- రేపటి యోగా డేను విజయవంతం చేయండి
- 27 నుంచి మేరా బూత్ సబ్ సే మజబూత్ కార్యక్రమాలు
- బిజెపి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్సులో బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్రంలోని కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరు తమతమ పోలింగ్ పరిధిలో సగటున వంద ఇండ్లకు వెళ్లి సంచలన సృష్టించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. పోలింగ్ బూతు అధ్యక్షులు, ఆపై నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించి, ఎవరెవరూ ఏ ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలవాలనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్క కార్యకర్త ఏ ఇంటికి వెళ్లినా ఆ ఇంటికి నరేంద్రమోడి పాలనా విజయాలు, ప్రజలకు చేసిన మేలుపై ప్రచురించిన కరపత్రాలను పంచడంతో పాటు 9090902024 నెంబర్‌రు డయల్ చేసి మిస్డ్ కాల్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పోలింగ్ బూత్‌ను శక్తివంతం చేయడమే లక్ష్యంగా మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ పేరుతో ఈనెల27 నుంచి జూలై 5వ తేది వరకు కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27న కార్యకర్తలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగిస్తారన్నారు. మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్‌లో భాగంగా పార్లమెంటుకు పది మంది చొప్పున తెలంగాణా నుంచి 170 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి, పోలింగ్ బూత్ కమిటీల బలోపేతంపై దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణాకు సైతం ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది కార్యకర్తలు ఈ నెల 27న వస్తున్నారని, వీరంతా ఏడు రోజులు పాటు ప్రతి శక్తి కేంద్రంలో పర్యటించబోతున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయండి

- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అసలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల కుటుంబాలు ఎలా ఉన్నాయో, ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగులకు నెలనెల సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని మండి పడ్డారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులను పెన్షన్ ఇవ్వలేదు, రిటైర్డ్ ఉద్యోగులకు వృద్దాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉంటయాన్నారు. ఆఉపత్రులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరం అవుతాయన్నారు. ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లిచకపోవడం అమానవీయం అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ మీ పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకు పరిమితమైందన్నారు. నెలల తరబడి రిటైర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులందరిది ఇదే పరిస్థితి అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌స్కీంను నిర్వీర్యం చేసి, వారికి వైద్య సేవలు అందకుండా చేశారన్నారు. పదోన్నతులు, పోస్టింగులు మీ వదిమాగదులను నియమించుకుని అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిషన్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి ఎన్నో విలువైన సూచనలు చేసినా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇదేనా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.

ఈనెలాఖరుతో మొదటి పిఆర్‌సి గడువు ముగియబోతుంది. వచ్చేనెల నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటి వరకు మీరు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించంచకపోవడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అన్నారు. కొత్త పిఆర్‌సిఇ అసలు అవసరమే లేదని, ఉద్యోగులు, పెన్షనర్లు మీకు ఓటేయ్యరని మీరు మీ సన్నిహితులతో అన్నట్లు వాస్తవలు వస్తున్నాయన్నారు. మీకు ఓట్లు, సీట్లే తప్ప ప్రజల బాగోగులు పట్టకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే పిఆర్‌సి వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డిఏ పెంచాలని బిజెపి తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జిమ్‌ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్ (మూసాపేట), జూన్ 19, ప్రభాతవార్త:** సనత్‌నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో జిమ్ ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి పేరు హరి సేనాపతి. ఒడిశాకు చెందిన హరి, బంజారాహిల్స్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ప్రొటీన్ ప్రొడక్ట్స్ అమ్మే షాప్ నిర్వ హిస్తున్నాడు. ఈ షాప్ ముసుగులో అతడు హానికారక స్టెరాయిడ్స్‌ని అమ్ము తు న్నాడు. ఇతనికి ఫేస్‌బుక్ ద్వారా చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. శ్రీనివాస్ వద్ద నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో జిమ్ ట్రైనర్లకు అమ్ముతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే రంగం లోకి దిగిన సనత్‌నగర్ పోలీసులు హరి సేనాపతిని అరెస్ట్ చేశారు. అతని వద్ద 33 రకాల ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ కేసు గురించి డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మెఫెంటరమైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఉన్న హరి సేనాపతిని తాము అరెస్టు చేశామన్నారు. అతని వద్ద ఉన్న 288 ఇంజెక్షన్లను తాము సీజ్ చేశామని, వీటిని మార్కెట్‌లో 1000 రూపాయల నుండి 1400రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లను వైద్యులు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగిస్తారని, బిపి లెవెల్స్ తక్కు వగా ఉన్నప్పుడు పెంచడానికి ఈ ఇంజెక్షన్ వాడతారని వివరించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు వీటిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అహ్మద్ ఖురేషి పరారీలో ఉన్నాడన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న తెలంగాణ



### ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన సర్కార్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్య మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉనసతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయం.. ఆలోచన. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యా సంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్రప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది. విద్యారంగంలో అత్యధిక గురుకులాలను కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుంది.

మన ఊరు- మన బడి మరియు మన బస్తీ- మన మడి పథకం కింద దశల వారీగా రూ. 7289 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలలో 3 దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 7289 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 12 రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించనున్నారు. మొదటి దశలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 9123 పాఠశాలలు అంటే 35 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతానికి రూ. 3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతి ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెంచుతూ వస్తున్నది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం కోసం సైకాలజిస్టులను నియమించారు. ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. అత్యంత పారదర్శకంగా డిగ్రీ కాలేజీలోలన అడ్మిషన్ల కోసం దోస్త్ విధానాన్ని 2016-17 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు 450 మంది ఉన్న అధ్యాపకుల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 1940కి పెరిగింది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించినందుకు 2019-20 సంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించింది. సాంకేతిక విద్యలో 17 కొత్త భవనాలను రూ. 127.33 కోట్లతో నిర్మించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్థాపించారు. విద్యార్థుల్లో మార్కుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. డిప్లమా పరీక్షల జావాబుపత్రాల మూల్యాంకనాన్ని ఆన్‌స్క్రీన్ డిజిటల్ ఎవల్యూషన్ సిస్టమ్(ఓఎస్‌డీఈఎస్) విధానాన్ని ప్రవేశ పెట్టారు. డిప్లమా కోర్సుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ విధానానిన ప్రవేశ పెట్టారు. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39 శాతం పురోగతి సాధ్యమైంది.

## సుస్థిర నగరాల అభివృద్ధికి టి హబ్, అర్బాంకో భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** సుస్థిరమైన నగరాల అభివృద్ధికి టి హబ్, ఆర్బాంకో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, మాల్దీవులలో అగ్రగామి పట్టణాభివృద్ధి సంస్థ అయి అర్బాంకో వ్యూవహాత్మకంగా భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాల్దీవు నగరాలను స్మార్ట్, స్థిరమైన పట్టణ కేంద్రాలుగా మార్చాలనే ఆర్బాంకో సహకారం అందించాలన్న టి హబ్ లక్ష్యం. స్టార్టప్, నెట్‌వర్క్‌ను, మాల్దీవుల ప్రత్యేక పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అకూకూలించడానికి అమలు చేయడానికి నైపుణ్యాన్ని ఉపయోగించుకోనున్నారు.

టి.హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్దీవులలో స్మార్ట్, స్తిరమైన నగరాలను సృష్టించే ప్రయత్నంలో ఆర్బాంకోతో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

టి హబ్ శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలో లోతైన నైపుణ్యం ఆర్బాంతో విజయన్ రియాలిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టి హబ్‌తో భాగస్వామ్యం మాల్దీవులలో స్మార్ట్, స్థితరమైన నగరాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని తాము నమ్ముతున్నామని ఆర్బాంకో మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ లతీఫ్ అన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్, ప్రేమలతా అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కాకున్నా దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఆయన కుటుంబం రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. హరితహారం పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నా రన్నారు. హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేశామని కెసిఆర్ చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో




హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేస్తే మొక్కలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. చెప్పిన లెక్కలకు వాస్తవానికి చాలా తేడా ఉందన్నారు. హరితహారం కోసం చేసిన ఖర్చులో 70శాతం డబ్బులను దోచేశారన్నారు. హరితహారంలో విచ్చల విడిగా డబ్బులను దోచుకున్నారన్నారు. సర్కారు చెబుతున్నట్లు నాటిన మొక్కల రాష్ట్ర భూమి సరిపోదన్నారు. హరితహారంలో ప్రభుత్వం చెబుతున్నవన్ని కాకి లెక్కలన్నారు. కెసిఆర్ చెప్పేవన్నీ వాస్తవాలు అయితే సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నీళ్ల దోపిడి, ఇసుక దోపిడి, చెట్ల పేరుతో దోడిపి, ప్రాజెక్టుల పేరుతో దోపిడి, లిక్కర్ దోపిడి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మొక్కమొక్కకు లెక్క తీస్తామన్నారు. సచివాలయంలో అవినీతి జరిగిందని, అమరవీరుల స్థూపంలో కూడా అవినీతి జరిగిందని, దీనిపై నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు.

## ముగిసిన పాలీసెట్ మొదటి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలీసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్‌లోని సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 25,706 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్టు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతకు సంబంధించి వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 12,274 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల అనంతరం సీట్ల కేటాయింపును చేపడతారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, విహెచ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, ఎర్రసత్యనారాయణ తదితరులు

## రూ. లక్ష రుణం అన్ని కులాలకు ఇవ్వాలి

### పెండింగ్‌లో ఉన్న 5.77లక్షల దరఖాస్తులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 19 ,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 14బిసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం ప్రకటించిందని దీనిని బిసి జాబితాల్లోని 130 కులాలకు వర్తింపజేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన బిసిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని గత ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 5లక్షల 77వేల మందికి వెంటనే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలోని ఓహోటల్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బిసి సంక్షేమసంఘం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈవేడుకల్లో కృష్ణయ్యతో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావుతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసిలు అన్నివిధాలుగా అన్యాయానికి గురవుతున్నారని 9ఏళ్ల కెసిఆర్ పాలనలో బిసిలకు సబ్సిడీ రుణాలు విడుదల కాలేదని ఆరోపించారు. బిసి కార్పొరేషన్‌లోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, మండల్ మిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆర్.కృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా బిసి కళాకారుడు రామలింగం పాడిన పాటకు విహెచ్ నృత్యం చేసి అందరినీ ఉత్తేజపరిచారు.

# 8వ అంతస్తు పైనుంచి దూకి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య



ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### అదనపు కట్నం కోసం నిత్యం భర్త వేధింపులే కారణం!

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 19, ప్రభాతవార్త:** అదనపు కట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు పిల్లలు సహ ఆత్మ హత్య చేసుకుంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికిందరాబాద్ బస్తీ లాల్‌పేట్ డివిజన్‌లోని జీవైఆర్ బస్తీలో ఈ సంఘటన జరిగింది. కవల పిల్లలైన ఇద్దరిని 8వ అంతస్తు పైనుంచి తోసేసిన మహిళ తాను కూడా దూకి ఆత్మహత్య చేసుకుంది. బన్సీలాల్‌పేట్‌లోని జీవైఆర్ బస్తీలో నివాసం ఉండే సౌందర్య, తన ఇద్దరు రెండు సంవత్సరాల (కుమారుడు, కుమార్తె) నిత్య, నిదర్శన కవల పిల్లలు సోమవారం మధ్యాహ్నం ఎనిమిదవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదనపు కట్నం కోసం భర్త నిత్యం పెట్టే వేధింపులు తట్టు కోలేకపోయారు. కొన్నిరోజుల కిందట సౌందర్య కుటుంబసభ్యులకు విషయం చెప్పగా వారు కూడా కోరిన కట్నం కొన్ని రోజుల తరువాత ఇస్తామని చెప్పినప్పటికి వేధింపులు ఆపలేదు. దీంతో సౌందర్య తన పిల్లలను బిల్డింగ్ పైనుంచి తోసేసి తాను కూడా దూకడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కొద్ది సమయం కిందటి వరకు సౌందర్య తమతోనే చలాకీగా మాట్లాడుతుండగా పిల్లలు ఆడుకుంటుండడం కనిపించిందని, ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవడం ఊహించుకోలేపోతున్నామని స్థానికులు ఆవేదన చెందారు. వారింట్లో తరచుగా గొడవలు జరిగేవని, తాముకూడా వారికి సర్ది చెప్పేవారమని తెలిపారు.

#### మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ సంతాపం..

సౌందర్య తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనకు కారణమైన నిందితుడిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. వీరికి ఏరకమైన సహాయం చేయడానికైనా ప్రభుత్వం, మంత్రిగా తాను సిద్ధంగా ఉంటామని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. మృతులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**కోనరావుపేట,ప్రభాతవార్త**





ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంమే ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం కోనరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మోడల్ స్కూల్ అవరణలో మొక్కలను నాటి, పల్లెదవాఖాన,వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించడంతో పాటు ఓపెన్ జిమ్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రసంగించారు.ప్రత్యేక తెలంగాణ అవతరించన తర్వాత గణనీయమైనా మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో మార్పులు రావడమే కాకుండా మండల కేంద్రంలో మరో పల్లె దవాఖనాల ప్రారంభించడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రజలకు మరింత మెరుగైనా వైద్య సేవలందించేందుకే వైద్య రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా వేములవాడలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయడం, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైనా వైద్య సేవలందిండచంతో కార్పొరేట్ ఆస్పత్రుల అధినేతలు ఊరూరా తిరుగుతూ, ఉచితంగా వైద్యం చేస్తామనే స్థాయికి వచ్చారన్నారు. వైద్య రంగం, విద్యరంగా, వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో తెలంగాణ ఏర్పడ్డంకా పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించాయన్నారు.2014లో మన సగటు ఆదాయం లక్షా 17 వేలు ఉండగా, ప్రస్తుతం మూడు లక్షల 17 వేలకు ఆదాయం పెరిగిందన్నారు. గ్రామంలో రూ.3 లక్షలతో ఓపెన్ జిమ్,రూ.6 లక్షలతో రెండు ఆర్ ఓ ప్లాంట్ పెట్టుకున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 200వ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించికున్నామన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో రూ. 30 లక్షలతో కల్వర్టు నిర్మించుకున్నామన్నారు. రూ.50 లక్షలతో మండల కేంద్రంలో సీసీ రోడ్లు వేసుకున్నామని, వచ్చే కొద్ది రోజుల్లోనే గడపగడపకు సీసీ రోడ్డు వేసుకుందామన్నారు. అదేవిధంగా జులైలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం గృహ లక్ష్మి కార్యక్రమం అంటే ఎవరు జాగల వారు ఇండ్లు కట్టుకుంటే వారికే రూ.3 లక్షల రూపాయాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించికుందామన్నారు. దళిత బందు నియోజకవర్గంలో 100 యూనిట్లు వచ్చాయాని, ప్రస్తుతం 1100 వచ్చే అవకాశం ఉన్నదని, గ్రామానికి 15 నుంచి 20 వరకు యూనిట్లు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే బీసీ బందు కూడా వస్తుందనీ, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,డీఎంహెచ్ఓ సుమన్ మోహన్‌రావు, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ నర్సింహచారి, ఉపసర్పంచ్ శ్రీనివాస్,బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు మల్యాల దేవయ్య,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపు పర్శరాములు, నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మహేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## పద్మశాలీలను కూడ లక్ష ఆర్థిక సాయం జాబితాలో చేర్చాలి

**- సంఘం అద్యక్షులు గోలి వెంకటరమణ**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం బిసీలకు ఇవ్వనున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకం జాబితాలో పద్మశాలీలను చేర్చాలని సిరిసిల్ల పద్మశాలి సంఘం అద్యక్షులు గోలి వెంకటరమణ కోరారు. సోమవారం పద్మశాలీలను ఆర్థిక సాయం జాబితాలో చేర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌లకు పద్మశాలి సంఘం ఆద్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సంద్భంగా అద్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ బీసీలకు లక్ష సాయం పథకంలో 15 బీసీ కులాలను లబ్దిదారులుగా చేర్చారని తెలంగాణలో అధిక జనాభా ఉన్న పద్మశాలి కులానికి అవకాశం లేకుండ పోయిందన్నారు. ఈ పథకంలో పద్మశాలి కులానికి అవకాశం కల్పించి అట్టి పథకంలో చేర్చాలని ఆయన కోరారు. పద్మశాలీలను ఈ పథకంలో చేర్చేలా మంత్రి కెటిఆర్ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళ సంఘం అద్యక్షురాలు కాముని వనిత, కార్యదర్శి మండల సత్యం, ఉపాద్యక్షుడు మోర రవీందర్ తదితరులున్నారు.

## కెనాన్ వెడ్డింగ్ వర్కషాప్ విజయవంతం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఫోటో వీడియోగ్రాపర్స్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో వెడ్డింగ్ ఫోటో గ్రఫీ వర్క్ షాప్ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కెనాన్ డిలార్ అకాష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటి ప్రపంచంలో కెమరాల యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో నిర్వహించిన వర్క్‌షాప్ విజయవంతం జరిగిందని అన్నారు. కొత్త కెమరాలు వాడే విధానాన్ని వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి సురేష్, నరేష్,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్దేశకులు జ్యోతి బా పూలే

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



సమాజ మార్గ నిర్దేశకులు జ్యోతిబా, సావిత్రి బాయి పూలేనని, వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు డివైడర్ల వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న జ్యోతి బా, సావిత్రి బాయి పూలే ఆదర్శ దంపతుల విగ్రహా ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్ష రాస్యతతో ఏమి సాధించలేమని ఆనాడే వారు ఎన్ని అవమానాలను ఎదుర్కొన్న విద్య వ్యాప్తి చేసేందుకు పూనుకొని తమ ప్రాణాలు సైతం అర్పించి నేడు ఆదర్శ, మహానీయులుగా మిగిలిపోయారని అన్నారు. అలాంటి మహానీయుల విగ్రహా ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మహానీయుల విగ్రహా ప్రతిష్టాపనలు చేసుకొని ముందుండాలని వారు కాఓరరు. కార్యక్రమంలో కౌన్సెలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తా

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

రెస్క్యూ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను టిబిజికెఎస్ కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని రెస్క్యూటీవ్ స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రెస్క్యూ సిబ్బందిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెస్క్యూ సభ్యులపై అధిక పని భారం పడుతుందని, పని వేళలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగితే రెండు, మూడు షిఫ్ట్‌లు అక్కడే ఉండాల్సి వస్తుందని, ఎలాంటి అలవెన్సులు గానీ, ఓటీలుగా గానీ ఇవ్వడం లేదని, ప్రమాద స్థలంలో రెస్క్యూ సభ్యులకు రిస్క్ అలవెన్సులతోపాటు ఓటి సౌకర్యం కల్పించాలని, జనవరి 26, ఆగస్టు 15 సింగరేణి డే లాంటి కార్యక్రమాల్లో రెస్క్యూలో పని చేస్తున్న ప్రతిభావంతులకు అవార్డులు ఇచ్చి గౌరవించాలని తదితర సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై టిబిజికెఎస్ అధినాయకత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అయిలి శ్రీనివాస్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు పందుల పోచాలు, జక్కుల కిషన్ రావు, గజనవేణి శ్రీనివాస్, భగవత్ శ్రీరామ్, కళాధర్, సల్ల శ్రీకాంత్, సురేందర్, ఎండి.నవాబ్ తదితరులున్నారు.




## ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాజీవ్ గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టె రుక్మిణి, తాళ్లపల్లి ప్రభాకర్,ఎల్లయ్య, బైరగోని నందయ్య, మందాల లింబయ్య, నాగండ్ల భూమేష్,పెంతాల శ్రీనివాస్,కమలాకర్, లక్ష్మారెడ్డి, అజీమ్, లంబరాజు,భాస్కరరావు, రాస రవీందర్‌రెడ్డి, శోభన్,రవి,మహేందర్, ధర్మేందర్, అనిల్,నవీన్, మధు,పాకాల వినయ్,గణేష్,సాయిలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటన

**- ఎల్లారెడ్డిపేటలో పాఠశాల భవనం ప్రారంబోత్సవం**

**- సిరిసిల్లలో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా నిర్మించిన ఎల్లారెడ్డిపేట పాఠశాల భవన సముదాయంను మంత్రి కెటిఆర్ ప్రారంబించనున్నారు. కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమం ప్రారంబోత్సవం, అనంతరం విద్యార్థులతో కలిసి మద్యాహ్న బోజనం చేయనున్నారు. మద్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లలో సుమారు వెయ్యి మంది వికలాంగులకు ఉపకరణాలను పంపిణీ చేయనున్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక చౌరస్తా వద్ద బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దామోదర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గతంలో ఎంతో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ప్రాజెక్ట్‌లు, ఇందిరమ్మ ఇండ్లు, గరిబీ హటావో అనే నినాదంతో బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యఓఉడు చిలుక సతీష్, సుల్తానాబాద్ కౌన్సెలర్స్ సునీత రాజు, రాజయ్య, నిషిత్, మాజీ ఎంపిటిసి రాజలింగం, తిరుపతి, మోబీన్, నన్ను మియా, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రతీ ఒక్కరూ కూడా హాజరయ్యారు. పాల్గొన్న వారందరికీ కూడా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తరుపున నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కవితను ఎందుకు అరెస్ట్ చేయలోదో బండి సంజయ్ సుత్తి నత్తి లేకుండా చెప్పాలి

**- కొనసాగుతున్న బిజెపి, బిఆర్ఎస్ అవినీతి సంబంధాలు - పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో సోమవారం మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచే కుట్ర బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్నాయని, బండి సంజయ్ చేస్తున్న పలుకులు, కేసీఆర్ ఆణిముత్యాలు అని అన్నారు. కేసీఆర్ పథకాలన్నీ కొనసాగిస్తామని చెప్పిన బండి సంజయ్ అని, కాంగ్రెస్‌కు చెందిన 30 మందికి కేసీఆర్ సీట్లు ఇస్తున్నారనడానికి హేతుబద్ధత లేదన్నారు. బీజేపీలో 30 సీట్లకు మించి డిపాజిట్లు కూడా రావని, బండి సంజయ్ పాదయాత్రకు ఫైనాన్స్ చేసిందే కేసీఆర్ అని, బండి సంజయ్ చేసే ఖర్చంతా గంగుల కమలాకర్ ద్వారా కేసీఆర్ భరిస్తున్నాడని అన్నారు. ఈటల రాజేందర్‌ను తొక్కడానికే బండి సంజయ్‌ను అరెస్టు చేయించి కేసీఆర్ హైప్ తెప్పించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి రావాలని, ఈ విషయంలో ఓ మెట్టు దిగుడానికి సిద్ధం అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా మమ్మల్ని ప్రజలు ఆశీర్వదిస్తారని తెలియజేశారు. తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారని కామెంట్ చేసిన మిమ్మల్ని ఓడిస్తారని అన్నారు. మేము అవసరం ఉన్నచోట కొత్త పథకాలను తీసుకువస్తామని, మార్పులను చేస్తామని, కాంగ్రెస్ పార్టీ బ్రాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం అని తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బీజేపీకీ, బీఆర్ఎస్‌కు బిజెపితోక పార్టీలలా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ వైఫల్యాలను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. 2018 తర్వాత వచ్చి హుజూర్ నగర్, నాగార్జున సాగర్ ఎన్నికల్లో బీజేపీకి ఎన్ని ఓట్లు వచ్చాయి. కనీసం రూ.2 కూడా దాటలేదు. హుజురాబాద్‌లో గెలుపు బీజేపీది కాదు, ఈటెల రాజేందర్‌ది మాత్రమే అని ఆ పార్టీ నేతలు చెప్పారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పడిపోవడడంతో బండి సంజయ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై, వేములవాడ దేవాలయం అభివృద్ధికి సంవత్సరానికి రూ.100కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ గురించి ఏనాడు ప్రశ్నించని బండి సంజయ్. అనంతరం రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల సమక్షంలో పొన్నం ప్రనభాకర్ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో, రాహుల్ గాంధీ జన్మదిని వేడుకల్లో నాయకులు కోమటి రెడ్డి పద్మాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఏండి.తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్ గౌడ్ శ్రావణ్ నాయక్ కొరివి అరుణ్‌కుమార్, రహమతు హుస్సేన్ మడపుహోమణన, చర్ల పద్మ బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఖజానాకు గండి

**- మృతి చెందిన వ్యక్తికి మూడేళ్ళుగా అసరా ఫించన్**
**- మూడేళ్ళు గడుస్తున్న అసరా ఫించన్ తొలగించని వైనం**
**- ధృవీకరణ పత్రాల జారీలో కార్యదర్శి చేతివాటం**
**- ఒకే వ్యక్తికి రెండు మరణ ధృవీకరణ పత్రాలు**


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE GRAM PANCHAYAT YELLAMPALLY
MANDAL V-SAIDAPUR DIST. KARIMNAGAR,
No..GP/ YLPL 2020
FORM NO.6
DEATH CERTIFICATE
This is to certify that the following information has been taken from the Original Record of DEATH, which is the Register for 2020 (year) Yellampally
Local Area of Tahsil (Mandal) V-Saidapur of Dist. KARIMNAGAR of State TELANGANA (INDIA),
01. NAME
02. SEX : Male
03. DATE OF DEATH
04. PLACE OF DEATH : Yellampally
05. REGISTRATION NO.
06. DATE OF REGISTRATION
07. NAME OF THE HUSBAND/FATHER
PANCHAYAT SECRETARY
GP Yellampally



**సైదాపూర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అసరా ఫించన్లు ఒకటి. ఎలాంటి అధారంలేని వృద్ధులు, వికలాంగులు, వితంతులకు ఆదుకునేందుకు ప్రభుత్వం అసరా ఫించన్లు అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కానీ, ఆ పథకాన్ని కొంత మంది అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై నీరుకారుస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి పేరుపై యేండ్లుగా అసరా ఫించన్ తీసుకుంటున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. మృతి చెందిన వ్యక్తులను పేర్లను తొలగించాల్సిన అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మృతి చెందిన వ్యక్తుల పేర్లను తొలగించని అధికారులు, అర్హులైన వ్యక్తులు దరఖాస్తులు చేసుకున్నప్పటికి వారికి ఫించన్లు మంజూరు చేయడంలో మాత్రం అధికారులు ఆలసత్వం వహిస్తున్నారు. మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వ్యక్తులకు గత రెండేళ్ళుగా అసరా ఫించన్లు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. సైదాపూర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు అనే వ్యక్తి 2020 మే 05న అనారోగ్యంతో మృతి చెందాడు. నాటి నుండి మృతుని కుమారుడు సుంకరి కుమారస్వామి అసరా ఫించన్ డబ్బులను ఓదెలుకు చెందిన ఎటిఎం కార్డు ద్వారా డ్రా చేస్తున్నాడు. అసరా ఫించన్ పక్కదారి పడుతున్న విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు గ్రామస్థులు తెలిపారు. ఓదెలు మరణ ధృవీకరణ పత్రాన్ని ఇచ్చిన సదరు కార్యదర్శి అసరా ఫించన్‌ను తొలగించకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు సైతం గ్రామస్థుడు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైన అధికారులకు స్పందించి సదరు కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఒకే వ్యక్తికి రెండు మరణ ధృవీకరణ పత్రాలు

మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు 2020 మే 11న కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య సమస్యలతో చికిత్సల నిమిత్తం వెళ్ళాడు. రెండు రోజుల తర్వాత ఓదెలు అదే ఆసుపత్రిలో మృతి చెందగా ఆసుపత్రి యాజమాన్యం సదరు వ్యక్తికి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, ఎల్లంపల్లి గ్రామ కార్యదర్శి సదరు వ్యక్తికి తిరిగి 2022 సెప్టెంబర్ 07న తిరిగి మరణ ధృవీకరణ పత్రాన్ని జారీ చేశాడు. ఎల్లంపల్లి గ్రామంలోనే ఓదెలు మృతి చెందినట్లుగా సదరు కార్యదర్శి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం మరణ ధృవీకరణ పత్రం ఇచ్చినప్పటికి గ్రామ కార్యదర్శి తిరిగి మరణ ధృవీకరణ పత్రం ఇవ్వడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు.

### కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : కదిరె రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



పలు అక్రమాలకు పాల్పడుతున్న గ్రామ కార్యదర్శిపై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మృతి చెందని వ్యక్తుల మరణ ధృవీకరణ ఎలా ఇస్తారు. మృతి చెందిన ఆసుపత్రి యాజమాన్యం గతంలోనే మరణ ధృవీకరణ పత్రం అందజేసినప్పటికి తిరిగి ఎలా ఇచ్చారు. మృతి చెందిన వ్యక్తికి గత మూడేళ్ళు అసరా ఫించన్ తొలగించకుండా చోద్యం చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఎల్లంపల్లి గ్రామంలోనే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో సైతం మృతి చెందిన వ్యక్తుల పేర్లను అసరా ఫించన్లు తొలగించడం లేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మృతి చెందిన వ్యక్తుల పేర్లను తొలగించి, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులు, పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కలను పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. చెట్లను పెంచడం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని అందించగలుగుతామన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ఎంతో కృషిచేస్తున్నారన్నారు. రాబోయే తరాల ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలో ఉంచుకొని హరితహారం కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ హరితహారంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారన్నారు. ఎస్పీ వెంట



అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, రవికుమార్; సిఐ భన్సీలాల్, ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**- ప్రజావాణిలో 195 అర్జీలు - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 195 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 195 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పొరేషన్‌కు 21, తహసిల్దార్ కొత్తపల్లి 19, తహసిల్దార్ రూరల్ 12 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 143 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్, సంయుక్త ట్రైని కలెక్టర్ నవీన్ నికోలస్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్, టోప్పో, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయానికి హాస్టల్స్ మంజూరు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయానికి బాలుర, బాలికల హాస్టల్స్ మంజూరైనట్లు ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల తెలిపారు. ఈ హాస్టల్స్ కేవలం గిరిజన పేద విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, శాతవాహన విశ్వవిద్యాలయానికి మధ్య హాస్టల్స్ నిర్మాణానికి సంబంధించి ఒప్పందం జరిగిందన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ, కమీషనర్ క్రిస్టినా జెడ్.చోంగ్తూ, శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ ఆచార్య ఎం.వరప్రసాద్ మధ్య ఈ ఒప్పంద పత్రాలు(ఎంఒయూ) మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, సెక్రెటరీ, కమీషనర్ క్రిస్టినా జెడ్ చోంగ్తూ, చీఫ్ ఇంజనీర్ శంకర్, ఏఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ప్రతిభను కనబరచాలి

**- మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాం**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ధన్గర్ వాడి ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రారంభించనున్న ఇంటరాక్టివ్ ప్యానెల్‌ల పనితీరును ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను మెరుగుపరుచడం జరిగిందని, పాఠశాలను పునరుద్ధరించుకోని అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్న విద్యావంతులైన టీచర్లను ప్రభుత్వ పాఠశాలల్లో నియమించడం జరిగిందని, విద్యార్థులందరూ బాగా చదువుకొని మంచి ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, ఎంఈఓ మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి







- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు,ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి సత్వర పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 37 పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.దివ్యాంగురాలు వద్దకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడ పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కర మార్గం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమం

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 27 ఫిర్యాదులను జిల్లా ఎస్పి స్వీకరించారు. బాధితులు గ్రీవెన్స్ డే సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉదయం 10గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## చెట్లను పెంచడం సామాజిక బాధ్యత

- భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందిస్తాం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చెట్లను పెంచడం సామాజిక బాధ్యత అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ హరితోత్సవంలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎస్పీ ఎగ్గడి భాస్కర్.హోమ్ గార్డు నుండిపై స్థాయి అధికారి వరకు తెలంగాణ హరితోత్సవం బాగస్వాములైన జిల్లా పోలీసులు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పరేట్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే బావితరాలకు మంచి కాలుష్యరహిత సమాజాన్ని అందిస్తామని,వివిధ ఫ్యాక్టరీల ద్వారా,మనుషుల ద్వారా వెలుబడే కార్బన్డైయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయని,కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే హరితహారం అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించడానికి ఎంతో కృషి చేస్తున్నారని బడ్జెట్లో 10 శాతం నిధులను పర్యావరణ పరిరక్షణ కేటాయిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు.హరితోత్సవ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ సమాజానికి కాలుష్య రహిత వాతావరణం అందించడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఇందుకోసం అందరూ మొక్కలు నాటాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.పోలీస్ శాఖ తరపున నర్సరీలను పెంచాలని సూచించడం జరిగిందని,అందులో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ తరపున మూడు నర్సరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో దాదాపుగా 6.5 శాతం అడవుల పెంపకాన్ని పెంపొందించుకోవడం జరిగిందని అన్నారు.చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు కారణంగా ఈ రకమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రకుమార్, మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ నరేష్,ఎస్పీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌రాజు,ఆర్ఐలు వామనమూర్తి, నవీన్, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి

- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 26 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు,భార్య భర్తల మధ్య విభేదాలు,ఫైనాన్స్,గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన సమస్యలపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,బాదితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బంగారు భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదాం - ఎమ్మెల్యే దాసరి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న హరితహారం తెలంగాణ రాష్ట్రం పచ్చదనముతో సశ్యసామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఆడప్ప రాజు శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా హరితహారంలో లక్షలాది



మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకలలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. మొక్కలను నాటి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని,తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామాల్లో అధికారుల నిర్ధారణ ప్రకారము పండ్లు,నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి నాలుగు అడుగులకు ఒక మొక్కను నాటే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బంగారు తెలంగాణ కోసం నిరంతరం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,పిఎసిఎస్ ఛైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,ఎంపీడీవో రామ్మోహనచారి,ఏవో నాగార్జున గోవర్ధన్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,మాజీ మార్కెట్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి,ఎంపిటిసి సువర్ణ చంద్రు,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం,ఉపసర్పంచ్ సుధాటి కరుణాకర్‌రావు,గ్రామశాఖ అధ్యక్షుడు సారంగపాణి,మహిళా అధ్యక్షురాలు మానస,బిఆర్ఎస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్,సబ్బని రాజమల్లు,కట్కూరి రంజిత్‌రెడ్డి, స్వరూప,లక్ష్మీ, కుమార్, రఘు, ధర్ముల రవి,బూర్ల రవి,ఎండి ఫకీర్,గ్రామ పాలకవర్గ శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ,గ్రామస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ I,3,5 సెమిస్టర్ (సీబీసీఎస్-ఆర్I6-బ్యాక్లోగ్స్) పరీక్షలు జూన్ 27 నుండి ప్రారంభం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం(బిఏ, బికాం, బిఎస్సీ, బిబిఏ, బిఎఎల్) డిగ్రీ ఒకటవ, మూడవ, ఐదవ సెమిస్టర్ (ఆర్ -19, బ్యాక్లోగ్స్) పరీక్షలు జూన్ 27న ప్రారంభమవుతాయని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.వి.శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ, ఐదవ సెమిస్టర్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మూడవ సెమిస్టర్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల జరుగుతాయని తెలిపారు.

## చిగురుమామిడి విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈగా ప్రకాషం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రం విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో నూతన ఏఈగా మంథెని ప్రకాషం విధుల్లో చేరి బాధ్యతలు తీసుకున్నారు. వీరు పెద్దపల్లి జిల్లా నుండి బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇంచార్జీగా లక్కిరెడ్డి రాజిరెడ్డి కొనసాగిన నేపథ్యంలో రెండు సెక్షన్లు ఇందుర్తి, చిగురుమామిడి ఒక్కరే చూసుకోవడం వలన శాఖ పర ఇబ్బందులు నేటి నూతన ఏఈ నియామకంతో తీరిపోనున్నట్లు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది ఈ సందర్భంగా నూతన ఏఈకి స్వాగతం పలికారు.




# ఆ మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఆడబోం..



## వన్డే వరల్డ్‌కప్‌కు బిసిసిఐకి పిసిబి షరతులు!

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్ అహ్మదాబాద్ మ్యాచ్‌ను మేం ఆడబోమని వేదికను మార్చాల్సిందేనని పాకిస్థాన్‌బోర్డు మళ్లీ పట్టుబట్టింది. హైబ్రిడ్‌మోడల్‌లో నిర్వహించాలని పట్టు నిలుపుకున్న పాకిస్థాన్ వన్డే వరల్డ్‌కప్ పరంగా కొన్ని ఆంక్షలుపెడుతోంది. వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ ఇప్పటికే షెడ్యూలు రెడీచేసింది. ఈ షెడ్యూలుప్రకటించేందుకు కూడా బిసిసిఐ సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే ఐసిసికి షెడ్యూలు పంపింది. దీనిపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అభ్యంతరాలు తెలిపింది. భారత్‌తో తాము ఆడే మ్యాచ్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆడేందుకు తాము సిద్ధంగాలేమని ఇన్ని రోజులు పిసిబి పట్టుపట్టింది. ఇపుడు మరో వేదికపైకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ఆడాల్సి ఉంది. దీన్ని చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అయితే ఈ వేదిక మార్చాలని పిసిబి అంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను చెన్నైలో ఎదురోడానికి తాము సుముఖంగా లేమని పిసిబి చెబుతోంది. ఆఫ్ఘన్ స్పిన్‌బౌలింగ్ బలంగా ఉండటంవల్లనే పిసిబి భయపడుతోందని తెలుస్తోంది. ఈటోర్నీలో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాను పాక్ ఎదుర్కొంటుంది.

ఈ వేదికను కావాలంటే చెన్నైకి మార్చాలని ఆఫ్ఘన్ మ్యాచ్‌ను బెంగళూరుకు మార్చాలని పిసిబి డిమాండ్‌చేస్తోంది. బిసిసిఐ ఇచ్చిన షెడ్యూలు ముసాయిదాను సెలక్టర్లు, నిపుణులకు పిసిబి పంపించింది. వాళ్లు కొన్ని మ్యాచ్‌లు వేదికల పరంగా అసంతృప్తి వ్యక్తంచేసారని పిసిబి అధికారులు చెపుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో చేపాక్‌లో ఆస్ట్రేలియాతో బెంగళూరులోజరిగే మ్యాచ్‌లపై ముఖ్యంగా సెలక్టర్లు అసంతృప్తి వ్యక్తంచేసారు. అందుకే ఈ వేదికలు రెండింటినీ మార్చాలని బిసిసిఐని అడగాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పాక్ మ్యాచ్‌ను బెంగళూరుకు, ఆసీస్ మ్యాచ్‌ను చెన్నైకి మార్చాలని అడగాలని వారు సూచించినట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి.



# నేనైతే పాక్‌టీమ్‌ను భారత్‌కు పంపను

## వన్డే వరల్డ్‌కప్‌పై పాక్‌మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్

**రావల్పిండి:** భారత పాకిస్థాన్‌మధ్య చాలా ఏళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడంలేదు. రాజకీయ ఉద్రిక్తతలే ఇందుకుకారణం. కేవలం ఐసిసి మెగా టోర్నీల్లో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. 2008లో భారత్ చివరిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అనంతరం పాక్‌జట్టు భారత్‌లోరెండుసార్లు పర్యటించగా మన టీమ్ అక్కడికి ఒక్కసారి కూడావెళ్లలేదు. 2023 ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాల్సి ఉన్నా తాము పాక్‌లో పర్యటించబోమని భారత్ చెప్పింది. దనీఇతో ఆటోర్నీన హైబ్రిడ్‌మోడల్‌లో నాలుగు మ్యాచ్‌లు పాక్‌లోను, తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోనలు నిర్వహిస్తున్నారు. బిసిసిఐ వ్యవహారశైలి హేతుబద్ధంగా లేదని పాక్‌మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలుచేసాడు.

టీమిండియా పాక్‌లో పర్యటించేందుకు బిసిసిఐ అంగీకరించకపోతే వన్డేప్రనపంచకప్ మ్యాచ్‌లు ఆడేందుకు వెళ్లవద్దన్నాడు. 2012లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకువెళ్లింది. 2016లో కూడా పర్యటించింది. ఇపుడు ఇక్కడికి రావడం భారత్ వంతు. నాకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే పాక్‌భారత్‌లో ఏమ్యాచ్ ఆడేందుకు అనుమతించను. ప్రపంచకప్ ఆడేందుకు కూడా వెళ్లనివ్వనని అన్నాడు. మేం భారత్‌లో ఆడేందుకు నిరంతరం సిద్ధంగా ఉంటామని, కానీ వారినుంచే సానుకూల స్పందన ఉండదని అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్‌పెద్దదని, ఇప్పటికే నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేస్తున్నామని, కాబట్టి మేం భారత్‌కువెళ్లక పోయినా దానివల్ల మాకు ఎలాంటి నష్టం ఉండదని జావెద్ వ్యాఖ్యానించాడు. క్రికెట్ అనేది ప్రజలను ఒకచోట చేర్చేక్రీడ అని క్రీడల్లో రాజకీయ అంశాలు ప్రధానం కాకూడదని ఆన్నాడు.

# ఉదారత చాటుకున్న ఫుట్‌బాల్ కప్ విజేత టీమ్!



**భువనేశ్వర్:** ఇంటర్‌కాంటినెంటల్‌ఫుట్‌బాల్‌కంప్‌గెలిచిన భారత ఫుట్‌బాల్ టీమ్ కప్ గెలవడంతోపాటు తన ఉదారతను కూడా చాటిచెప్పింది. ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్‌కప్ ఫైనల్‌లోభారత్ ఘనవిజయం సాధించడంతో ఒడిశా ప్రభుత్వం సునీల్‌ఛేత్రి జట్టుకు కోటి బహుమతిగా ప్రకటించింది. అయితే ఇదే రాష్ట్రంలో ఇటీవల గోరరైలుప్రమాదంచోటుచేసుకుని 280 మందికిపైగ అమృతిచెందా భారీ సంఖ్యలో ప్రయాణీకులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీనితో తమకు ప్రకటించిన బహుమతినుంచి 20 లక్షలను రైలుప్రమాద బాధిత కుటుంబాలకు ఇవ్వాలని ఫుట్‌బాల్ జట్టునిర్ణయించిందని టీమ్‌ప్రకటించింది. మాజట్టుగెలిచినందుకు నగదు బహుమతిప్రకటించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలని అయితే ఇదే సమయంలో మేం అందులోనుంచి 20 లక్షలను రైల్వేప్రమాద బాధితులకు అందించాలనుకుంటున్నట్లుడ్రెస్సింగ్‌రూమ్‌నుంచి తీసుకున్న సమిష్టినిర్ణయం అని భారత ఫుట్‌బాల్‌జట్టు ట్వీట్‌చేసింది. ఆదివారం జరిగినఫైనల్స్‌లో 2-0గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది.



# ఒక్క మ్యాచ్ ఓడితేనే కెప్టెన్సీ మార్చాలా?

## ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ విస్మయం

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ జట్టు ఓటమితో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను మార్చేస్తారన్న ప్రచారంపై ఆసీస్ మాజీ కెప్టెన్‌మైకేల్‌క్లార్క్ విస్మయం వ్యక్తంచేసాడు. ఒక్క మ్యాచ్ ఓడిపోగానే రోహిత్‌ను చెత్తకెప్టెన్ అనడం కరెక్ట్ కాదని క్లార్క్ అన్నాడు. నేనైతే రోహిత్‌పైనే నమ్మకం ఉంచుతానని ఆతడు మంచి కెప్టెన్ అని అన్నాడు. తన అగ్రెసివ్ విధానం నాకు ఎంతో ఇష్టం అన్నాడు. ఎంత పాజిటివ్‌గా ఉంటాడో అంతే పాజిటివ్‌గా ఆడతాడని అన్నాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఆతని సక్సెస్ చూడాలని క్లార్క్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా గెలవలేదనే కారణంతో జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ పనికిరాడని అనడం సమంజసంకాదని వరుసగా రెండోసారి భారత జట్టు ఫైనల్‌చేరిందన్న అంశం మరిచిపోకూడదన్నాడు. అదికూడా టెస్టుల్లో ఈఫీట్‌సాధించడం అంత ఈజీ కాదని గత నాలుగేళ్లలో ఈటీమ్ ఆడిన టెస్టులుచూస్తేనే వాళ్లు ఎంతగొప్పగా ఆడుతున్నారో అర్థం అవుతుందని వన్డేవరల్డ్‌కప్ కూడా ఉన్న నేపథ్యంలోజట్టులో నిలకడ ముఖ్యమని క్లార్క్ హితవుచెప్పాడు.

# గాయం చూసికూడా జరిమానా వేస్తారా?

## మొయిన్ ఆలీకి ఫైన్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్

**లండన్:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీపై ఐసిసి భారీ జరిమానా విధించింది. మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్రజడేజాకు కూడా అలాగే ఐసిసి ఫైన్‌వేసింది. ఈ సిరీస్‌కోసం రిటైర్‌మెంట్ వెనక్కుతీసకున్న మొయిన్ ఆలీ మంచి బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. రెండోరోజు ఆటలో తన వేలికి నొప్పిపుట్టకుండాస్ప్రే కొట్టుకున్నాడు. దీనితో అది ఐసిసి నిబంధనల్లో లెవల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా వేసారు. అయితే ఇలా ఆతడికి ఫైన్ వేయడం సరికాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్‌హాగ్ అన్నాడు. ఆలీ కావాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి స్ప్రేకొట్టుకని రావచ్చని, అతనేం కావాలనిక్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీచేయలేదని హాగ్ అన్నాడు.

# రోహిత్ వారసుడి ఎంపిక ఇలాగేనా?

## బిసిసిఐపై మాజీ సెలక్టర్ వెంగ్ సర్కార్ మండిపాటు



**ముంబయి:** ఐసిసి ట్రోఫీ కోసం భారత్ నిరీక్షిస్తోంది. ఇప్పటివరకూ 2013 తర్వాత ఒక్క ఐసిసి టైటిల్‌కూడా నెగ్గలేదు. వరుసగా రెండోసారి కూడా ఓటమి పాలయింది. ద్వైపాక్షిక సిరీస్‌లో సత్తా చాటుతున్నా ఐసిసి నాకౌట్లలో భారత్ జట్టు తడబడుతుండటం పట్ల కొంత కాలంగా చర్చనడుస్తోంది. టీమిండియా మాజీ సెలక్టర్ 1983 వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడయినదిలీప్ వెంగ్ సర్కార్ భారత జట్టు వైఫల్యాల పట్ల జట్టును నడుపుతున్న తీరుపట్ల తీవ్రంగా నిరాశచెందారు. రోహిత్ శర్మకు సరైన వారసుడిని తయారుచేయలేక పోయారంటూ గత కొన్నేళ్లుగా సెలక్టర్ల తీరుపై వెంగ్ సర్కార్ మండిపడ్డారు. దురదృష్టం ఏంటంటే గత ఆరేడేళ్లుగా సెలక్టర్లలో విజన్ ఆటగురించి లోతైన పరిజ్ఞానం క్రికెట్ సెన్స్ కనిపించలేదని, ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోతే ఒకేసారి ఒకటికంటే ఎక్కువ పర్యటనలు చేయాల్సి వస్తే సీనియర్ ఆటగాడైన శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌చేసారు. భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం ఇలాగేనా అని వెంగ్‌సర్కార్‌ప్రశ్నించారు. బిసిసిఐ ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుఅని సరిగా ముందుకువెళ్లలేకపోయిందన్నాడు. ఎవరినీ తీర్చిదిద్దలేదు. ఒప్రణాళిక లేకుండా వ్యవహరించారన్నాడు. మన బెంచ్ బలం ఎక్కడుంది. ఐపిఎల్ నిర్వహించడం మీడియా హక్కులరూపంలో కోట్లు సంపాదించడం ఇదేనా పెద్ద ఘనత అని వెంగ్ సర్కార్ ఎద్దేవాచేసారు.

# లగ్జరీ కార్ల టైర్ల కంపెనీపై నియంత్రణ నిలిపివేత

# వాణిజ్యం

# నిలకడగా పసిడి ధరలు

**ముంబై, జూన్ 19:** మహిళలకు అత్యధిక ప్రియమైన వాటిలో పసిడి ఒకటి. బంగారం కొనుగోలుకు మహిళలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు మరింత ఎక్కువైంది. సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,100గా




ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,110గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,100గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,490గా ఉంది. న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,260గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,260గా ఉంది. కోల్‌కతాలో బంగారం 22 క్యారెట్ల ధర రూ.55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,150గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,610గా ఉంది. హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 55,100లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.60,100గా ఉంది. ఇక వెండి ధర ముంబైలో కేజీ ధర రూ.73,500లుగా ఉండగా, చెన్నైలో రూ.78,800లుగాఉంది. ఢిల్లీలో వెండిధరరూ.73,500లుగా ఉండగా, కోల్‌కతాలో వెండి ధర రూ.73,500లుగా ఉంది. బెంగళూరులో వెండి ధర కేజీ రూ.74,750గా ఉండగా, హైదరాబాద్‌లో వెండి ధర కేజీ రూ.73,500, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి ధర రూ.78,800లుగా ఉన్నాయి.

**చైనా, జూన్ 19:** ఐరోపా సమాఖ్యలోని కీలక దేశమైన ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల టైర్ల తయారీ సంస్థ పిరెల్లీ విషయంలో చైనాకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ కంపెనీ సినోకెమ్‌కు మిలన్ కేంద్రంగా పనిచేసే పిరెల్లీలో 37 శాతం వాటాలున్నాయి.



ఈ నేపథ్యంలో సినోకెమ్ నియంత్రణాధికారాలను ఇటలీ నిలిపివేసింది. ఇప్పటికే పశ్చిమ దేశాలకు చైనాకు మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనాలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఇటలీ ఈ చర్యను తీసుకోవడం విశేషం. ఈ పరిణామాలపై పిరెల్లీ పెట్టుబడిదారులకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం కంపెనీ మాజీ సిఇఒ, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మార్కో ట్రెంచెట్టీకి చెందిన కామ్‌ఫిన్‌కంపెనీ మాత్రమే సిఇఒ అభ్యర్థులను నామినేట్ చేస్తుందని పేర్కొంది. ఈ కంపెనీలోని కార్పొరేట్ కార్యనిర్వహణలో చేసే ఎటువంటి మార్పులైనా ప్రభుత్వ పరిశీలన తర్వాతే జరగాలని ఆదేశించింది. పిరెల్లీలో చైనాకు చెందిన కంపెనీలకు దాదాపు 49శాతం వాటాలు న్నాయి. కంపెనీ ప్రస్తుత షేర్‌హోల్డర్ విధానాలను మార్చాలని భావిస్తున్నట్లు ప్రధాన వాటాదారు అయిన సినోకెమ్ ఇటలీ ప్రభుత్వానికి మార్చిలో సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటలీలోని గోల్డెన్ పవర్ ప్రొడ్యూసర్ నిబంధనల కింద ఈ ఒప్పందాన్ని ప్రధాని జార్జియో మిలోని పరీక్షించారు. ఇటలీకి వ్యూహాత్మకంగా కీలకమైన కంపెనీలను రక్షించేందుకు గోల్డెన్‌పవర్ ప్రొడ్యూసర్ నిబంధనలను వాడతారు. పిరెల్లీని 2015లో 7.1 బిలియన్ యూరోలకు కొందరు ఇన్వెస్టర్ల బృందం కొనుగోలు చేసింది. దీనిలో కెమ్‌చైనా, కామ్‌ఫిన్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆరెల్ల తర్వాత కెమ్‌ఫిన్ చైనా ప్రభుత్వ రంగ కంపెనీ సినోకెమ్‌లో విలీనమైంది. దీంతోపాటు ప్రభుత్వ రంగానికి చెందిన సిల్క్ రోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు కూడా పిరెల్లీలో 9శాతం వాటా ఉంది.

# పిఎస్‌యుల నుంచి కేంద్రానికి భారీ డివిడెండ్




**ముంబై, జూన్ 19:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం 67 లిస్టెడ్ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రికార్డుస్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశం ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో అందుకున్న రూ.50,583 కోట్ల డివిడెండ్ కంటే ఈ సారి 24.7 శాతం ఎక్కువగా రూ.63,056 కోట్లను పొందవచ్చని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక తెలిపింది. ఇది కరోనా మహమ్మారి యేడాదిలో ప్రభుత్వం అందుకున్న రూ.29,049 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ కావడం విశేషం. ప్రస్తుతానికి గెయిల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, బాల్మెర్ లారీలతో సహా పలు పిఎస్‌యులు ఇంకా తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించకపోవడంతో మొత్తం ఎంత డివిడెండ్ కేంద్ర ప్రభుత్వానికి అందనుందనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం అందుకోబోయే మొత్తం డివిడెండ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటాయే దాదాపు రూ.18వేల కోట్లు ఉంటుందని అంచనా. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.11,525 కోట్ల కంటే 56శాతం ఎక్కువ. కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ సంస్థలు రూ.45 వేల కోట్ల వరకు అందచేయనున్నాయి. ఇది అంతకుముందు ఇచ్చిన దాని కంటే 15,4శాతం అధికమని నివేదిక పేర్కొంది.

# మార్కెట్లకు ఎఫ్‌పిఐల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 19:** భారత్ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు వరుసగా నాలుగో నెలలోనూ పెట్టుబడులను కొనసాగించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూలంగా ఉండడంతో ఎఫ్‌పిఐలు జూన్‌లో ఇప్పటివరకు రూ.16,405 కోట్ల విలువైన నిధులు భారత్ మార్కెట్లలో ఉంచారు. గత నెలలో తొమ్మిది నెలల గరిష్టం రూ.43,838 కోట్లు, అంతకుముందు ఏప్రిల్‌లో రూ.11,631 కోట్లు, మార్చిలో రూ.7,936 కోట్ల విలువైన షేర్లను ఎఫ్‌పిఐలు కొనుగోలు చేశారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు



జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు మరికొంత కాలం పాటు భారత మార్కెట్లపై విశ్వాసాన్ని కొనసాగిస్తారని ఒక నివేదిక తెలిపింది.


# బెటర్‌డాట్‌కామ్‌లో ఉద్యోగాల కోత

**ముంబై, జూన్ 19:** లేఆఫ్స్ పేరు వింటుంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతంలో కేవలం ఐటి కంపెనీలకే పరిమితమైన ఈ పేరు, ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలనూ వణికిస్తోంది. దిగ్గజ కంపెనీలు కూడా ఆర్థిక మందగమనం పేరిట ఉద్యోగులపై వేటు వేస్తూ, ఖర్చులు తగ్గించుకుంటూనే ఆదాయం పెంచుకుంటున్నాయి. తాజాగా బెటర్‌డాట్‌కామ్ 4వేల మందికి ఉద్వాసన పలికడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బెటర్‌డాట్‌కామ్ సిఇఒ జూమ్ కాల్ ద్వారా ఉద్యోగులను తొలగించిన నెలరోజుల్లోనే కంపెనీలో మళ్లీ లేఆఫ్‌లు ప్రారంభమైనట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇప్పటివరకు యుఎస్, ఇండియాలో దాదాపు 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ ప్రకటించారని తెలిసింది. తాజా తొలగింపుల రౌండ్‌లో బెటర్‌డాట్‌కామ్ తన మొత్తం రియల్ ఎస్టేట్ బృందాన్ని తొలగించినట్లు టెక్క్లూజివ్ తెలిపింది. తమ యూనిట్‌ను కూడా మూసివేసినట్లు వెల్లడించింది. అయితే ఈ దఫా ఉద్యోగాల కోతలో ఎంతమందికి పింక్ స్లిప్‌లు ఇచ్చారో మాత్రం స్పష్టంగా తెలియచేయలేదు. ఈ మార్ట్‌గేజ్ సంస్థ కూడా ఇన్-హౌస్ నుంచి భాగస్వామ్య ఏజెంట్ మోడల్‌కు మారాలని యోచిస్తున్నట్లు మీడియా నివేదికలు కూడా స్పష్టం చేశాయి. కొన్ని నెలల క్రితం బెటర్‌డాట్‌కాం సిఇఒ జూమ్‌కాల్ ద్వారా 900 మంది ఉద్యోగులను తొలగించారు. దీంతో ఆయనపై పలు విమర్శలు వచ్చాయి. యేడాది తర్వాత కంపెనీ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి లేదా తొలగించడానికి ఒక ఆప్షన్ ఇచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా 4వేల మంది వరకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది.




## రేటింగ్ అప్‌గ్రెడేషన్‌కు భారత్ కసరత్తు

**ముంబై, జూన్ 19:** ప్రపంచమంతా ఆర్థిక అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ ఇండియా ఓ బ్రైట్ స్పాట్ అంటూ పలు అంతర్జాతీయ సంస్థలు కొనియాడాయి. అయితే ఆ పొగడ్తల వెనుక పలు కారణాలు ఉంటాయనడంలో సందేహం లేదు. కానీ ఇటీవల పలు రేటింగ్ సంస్థలు భారత్‌పై తమ దృక్పథాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రేటింగ్ పెంపు కోసం భారత అధికారులు మూడీస్‌ను సంప్రదించినట్లు కూడా తెలిసింది. అంతర్జాతీయ విపణిలో ఇండియాకు మంచి ఇమేజ్ ఉంది. కానీ దానిని ఉపయోగించి క్రెడిట్ రేటింగ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి ఏజెన్సీలను మాత్రం ఒప్పించలేకపోయింది. భారత బలాలను గుర్తించినప్పటికీ, ఇండియాకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ బిఎఎ3 రేటింగ్‌ను ఇచ్చింది. ఫిచ్, ఎస్అండ్‌పి కూడా అదే బాటలో బిబిబి-రేటింగ్




ను నిర్ణయించాయి. ఇది అత్యల్ప పెట్టుబడి గ్రేడ్‌ను సూచిస్తుంది. మూడీస్ ఎగ్జిక్యూటివ్‌లను కలిసినప్పుడు భారత ప్రభుత్వ అధికారులు మరియు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ఏజెన్సీని ఒప్పించేందుకు బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు, రుణాలను కీలక అంశాలుగా ప్రస్తావించినట్లు, ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇండియా కంటే ఎక్కువగా రేట్ చేయబడడంతో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారని పేర్కొంది. 2023లో ఆర్థిక వృద్ధి 7.2 శాతానికి చేరుకోవడం, గత నెల అంచనాలు 6.1శాతాన్ని మించడంతో మూడీస్ తన నిర్ణయం మార్చుకుంటుందని ఆశిస్తున్నారు. అయితే మూడీస్ ఉపయోగించిన గణాంకాలను ప్రశ్నించడం, ఇండియాని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూడడం వంటివి చేయలేదని తెలుస్తోంది. నగదు ప్రవాహాన్ని పెంచడానికి క్రెడిట్ రేటింగ్స్ ముఖ్యమని ప్రధాన ఆర్థిక సలహాదారు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

# బిజెపి పార్టీ విజయంలో మోర్చాల పాత్ర కీలకం

**- మంథనిలో బిజెపి గెలుపు ఖాయం**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త




భారతీయ జనతా పార్టీ ప్రతి విజయంలో వివిధ విభాగాల మోర్చాల పాత్ర చాలాకీలకంగా ఉంటుందని వారి ద్వార ప్రజల్లోకి మరింత చేరువగా బిజెపి పార్టీ వెలుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ మోరా ్చల సీనియర్ నాయకుల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, జిల్లా అద్యక్షుడు రావుల రాజేందర్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రతి విజయంలో మోరా ్చల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. వచ్చే లోకసభ, అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలోబిజెపి జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్ర ్టంలో కెసిఆర్ నియంత పాలనపైన ప్రజలు విసుగు చెందారని తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలపైన ప్రజలు విసుగుచెందారని ఈ సారి మంథనిలో బిజెపి జెండా ఎగురటం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల ఇంఛార్జీ వీరబోయిన రాజేందర్, కాటారం అద్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, నాయకులు కొండపాక సత ్య ప్రకావ్, సదాశివ్, భోగోజు శ్రీనివాస్, బిరుదు గట్టయ్య, మచ్చగిరి రాము, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సెమీ ఫైనల్‌కు సై అంటున్న టిబిజికెఎస్

**- కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయం**
**- జాతీయ సంఘాలను ఎదుర్కొంటాం**
**- కొత్తగూడెం సమావేశంలో సైరన్ ఊదిన గులాబీ దళం**
**- అధ్యక్షులు వెంకట్రావ్ సారథ్యంలో హ్యాట్రిక్ సాధిస్తాం**
**- దళ నేతలు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య ధీమా**

గోదావరిఖని, ప్రభాతవార్త.





సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు సై అంటే సై అంటున్నారు గులాబీ నాయకులు. రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్‌ఎస్-బిఆర్‌ఎస్ పార్టీ అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఆదివారం నాడు సింగరేణి కార్పొరేట్ కార్యాలయం కొత్తగూడెంలో టిబిజికెఎస్ కేంద్ర కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బి.వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య పాల్గొన్న ఈ సమావేశంలో సింగరేణి సంస్థలోని అన్ని డివిజన్లలోని కేంద్ర కమిటీ కార్యవర్గం, కమిటీ సభ్యులు దాదాపు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకట్రావ్, కమిటీ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో మరో రెండు నెలలలో జరుగబోయే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో టిబిజికెఎస్ బలమైన శక్తిగా నిలిచి మూడవసారి వరస విజయంతో హ్యాట్రిక్ సాధించి రాష్ట్ర టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల ద్వారా రాష్ట్ర అధినేత కెసిఆర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని కార్మికులను కోరారు. సింగరేణి సంస్థలో టిబిజికెఎస్ క్రమశిక్షణతో బాధ్యత గల యూనియన్ అని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు జాప్యం జరగడానికి కార్మిక శాఖ అధికారులు కారణమని ఆయన అన్నారు. అందుకే ఈ సారి ఎన్నికలకు ముందుగానే కాలపరిమితి నాలుగు సంవత్సరాలుగా ప్రకటించాలని టిబిజికెఎస్ కోరుతుందని అన్నారు. సింగరేణి సంస్థలో ఎప్పుడూ ఎన్నికలు నిర్వహించిన మనమందరం సమర్థవంతంగా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. గత ఎన్నికలలో సింగరేణి సంస్థలో పదకొండు డివిజన్లలో తొమ్మిది డివిజన్లలో మెజారిటీ సాధించి ప్రాతినిధ్య యూనియన్‌గా ఓవర్ ఆల్‌గా స్పష్టమైన మెజారిటీ సాధించి కంపెనీ లెవల్ గుర్తింపు పొందిన యూనియన్‌గా టిబిజికెఎస్ నిలిచిందని వెంకట్రావ్ గుర్తు చేశారు. ఇక ఈ సారి సింగరేణిలో జరుగబోయే ఏడవ దఫా ఎన్నికలలో పదకొండు డివిజన్లకు పదకొండు డివిజన్లలో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందాలని, అలాగే మొత్తం సింగరేణిలో అధిక మెజారిటీ సాధించి ఓవర్ ఆల్ గుర్తింపు సంఘంగాఘన విజయం సాధించాలని ఆయన కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల ద్వారా కార్మికులకు పిలుపునిచ్చారు. అయితే ఈ సారి జరిగే సింగరేణి ఎన్నికలు రాష్ట్రంలో త్వరలోనే జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరుగుతున్నందు వల్ల సింగరేణి ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలోనే త్యంత ఆసక్తికరమైన అంశంగా తయారైంది. సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా దాదాపు 12 అసెంబ్ల స్థానాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 12 అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రభావితం చేస్తాయి. అందుకే సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలుఎంతో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నారు.

# మొక్కల పెంపకంలో సింగరేణి ముందుంటుంది

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకంలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి వేడుకల్లో భాగంగా సోమవారం ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతీ సంవత్సరం హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకొని పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్ఓటూ జిఎం బచ్చ రవీందర్, ఏరియా పర్యావరణ అధికారి సురేష్ బాబు, అధికారులు జి.రాజేంద్ర ప్రసాద్, ధనుంజయ, మురళీ క్రిష్ణ, వెంకట మోహన్, అనిల్ కుమార్, చంద్రరాజు, వేణుగోపాల్, వంశీధర్, పివి.రమణ, ప్రతాపగిరి రాజు, ధనలక్ష్మిభాయి, జె.సునీత, మండల శ్రీనివాస్, చిప్ప సత్యనారాయణ తదితరులున్నారు.

## మున్నూర్ కాపు అడహక్ కమిటి ఏకగ్రీవం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పట్టణ మున్నూర్ కాపు సంఘం అడహక్ కమిటి ఏకగ్రీవం సోమవారం ఎనుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కన్వీనర్‌గా అగ్గిరాములు ఎనుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల మున్నూర్ కాపులంత ఐకమత్యంతో ఉండి సంఘం అభివృద్ధికి పాటు పడుతామని అన్నారు.కో కన్వీనర్ నీలి శంకర్, కల్లూరి రాజు, ఆకుల చిన్న , బైరి ప్రభాకర్, మధు, భీమవారం శ్రీనివాస్,దూమల రవి, అకుల సత్యనారయణ, నంది శంకర్, రాజు, సత్తయ్య, ప్రకాష్ ,రమేష్, వెంక్రటాజం, లక్ష్మిరాజం, శ్రీనివాస్, దశరథం, పరుశురాం, శ్రీనివాస్, లక్ష్మినారయణ, నర్సయ్య ఎక్రగీవంగా ఎనుకున్నారు.




## మంథనిలో ఘనంగా రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు**

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ఏఐసిసి అద్యక్షుడు రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మంథనిలో యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి రాహూల్‌గాంధీ కాబోయే ప్రధాన మంత్రి అవుతున్నాడని అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. భారత్‌జోడో యాత్ర ద్వార దేశ ప్రజల సమస్యలను తెలుసుకున్న రాహూల్‌గాంధీ వాటి పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. యూపిఏ ప్రభుత్వ హాయంలో ఉపాధిహామి, నిర్భయ చట్టం, మహిళా సాధికారిత, ఆహార భద్రత లాంటి అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన వ్యక్తి రాహూల్‌గాంధీ అన్నారు. యూత్ కాం గ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల మన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేఖర్, అజీంఖాన్, గోటికార్ కిషన్, రావికంటి సతీష్, ఒడ్నాల శ్రీనివాస్, పోలు శివ, దొరగోర్ల శ్రీనివాస్, పార్వతి కిరణ్,నూకల బానయ్య, పెంటరి రాజు, భండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మంథని పట్టణ అద్యక్షునిగా బూడిద తిరుపతి

**- నియామాక పత్రం అందించిన వివేక్ వెంకటస్వామి**

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ మంథని పట్టణ అధ్యక్షునిగా బూడిద తిరుపతిని నియమిస్తూ జిల్లా అద్యక్షుడు రావుల రాజేందర్ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి చేతుల మీదుగా నియామాక పత్రాన్ని తిరుపతి అందుకున్నారు. బిజెపి కార్యలయంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు వారు నియామాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిపార్టీ పట్టణ ప్రాంతంలో మరింత బలోపేతం చేసేవిధంగా కృషిచేయాలన్నారు. అదేవిధంగా తిరుపతి మాట్లాడుతూ తనపైన నమ్మకంతో మంథని పట్టణ అధ్యక్షునిగా నియమించినందుకు ఆయన జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్‌వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, జిల్లా అద ్యక్షుడు రావుల రాజేందర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సునీల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు.కాగా బూడిద తిరుపతి నియామాకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు మల్కా మోహన్‌రావు, నాంపల్లి రమేశ్, కోరబోయిన మల్లికార్జున్, ఎడ్ల సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పరిధిలో వన సంపదను పెంచుకోవాలి

**- చెట్ల పెంపకంతో భవిష్యత్తు తరాలకు మేలు**

**- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**

మంథని రూరల్ – ప్రభాతవార్త

నీటిపారుదల శాఖ పరిధిలోని ప్రాజెక్టుల పరిధిలో విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని వీటితో భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని పార్వతి బ్యారేజి వద్ద నీటిపారుదల భూమిలో ఏర్పాటు చేసిన సంపద వనాలను ప్రారంభించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నీటిపారుదల శాఖ పరిధిలోని భూముల్లో మొక్కలు నాటి వాటిని పెంచే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. దీనిలో భాగంగా ఎస్సారెస్పి కాలువల వెంబడి,నీటి వనరుల వద్ద గుర్తించి స్థలంలో పెద్దఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 353



పల్లె ప్రకృతి వనాలు 65 బృహత్ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామని నీటిపారుదల శాఖ పరిధిలో జరిపే బ్లాక్ ప్లాంటేషన్ సంపద వనాలుగా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 235 ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో పరిశ్రమలు కోల్‌బెల్టు ఉన్నందున మరింత విస్తృతంగా గ్రీన్ కవర్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం అటవీశాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలు సమన్వయంతో ప్రభుత్వ యంత్రాం ప్రజలను భాగస్వాములను చేస్తూ గత 8 విడుతల్లో జిల్లాలో 5కోట్లకు పైగా మొక్కలు నాటామన్నారు. హరితహారం కింద నాటేందుకు అవసరమైన మొక్కలను మనమే తయారు చేసుకునే దిశగా ప్రతి గ్రామాల్లో మున్సిపాలిటీల్లో నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నాటిన మొక్కలను వాటర్ ట్యాంకర్లద్వార నీటితో సంరక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మొక్కలు పెంచి వాటిని సంరక్షించటానికి ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, ఎంపిపి కొండా శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎంపిటిసి సత్యవతి, తాహసీల్దార్ బండి ప్రకాశ్, ఎంపిడివో రమేష్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావు, ఐకెపి ఎపిఎం పద్మ, బ్యారేజి ఇంజనీరింగ్ అధికారులు విశే ్వశ్వర్‌రావు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

**- రాహుల్ గాంధీ 53వ జన్మదినం సందర్భంగా 53 మంది రక్తదానం**

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**




జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాహుల్ గాంధీ 53వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి దిక్సూచి, త్యాగాలను నిలయమైనటు వంటి కుటుంబం నుండి వచ్చిన మహోన్నత వ్యక్తి, దేశానికి ఆదర్శవంతమైన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రాహుల్ గాంధీ 53వ జన్మదినం సందర్భంగా సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జద్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని దామోదర్ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... మన నాయకుని జన్మదినోత్సవం యావత్ దేశం పండుగ రోజుగా భావిస్తున్నదని అన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే సంకల్పంతో రాహుల్ గాంధీ 53వ జన్మదిన సందర్భంగా 53 మందితో రక్తదానం చేపించి మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సుంకరి రమేష్, ఎండి. సలీం, శ్యామ్ సుందర్ రెడ్డి, వంగ రామకృష్ణ, పూదరి రేణుకా శివ కుమార్ గౌడ్, అబ్దుల్ రహమాన్ అన్సారీ, ఫయాజ్ మహమ్మద్, రవి, జైపాల్ రెడ్డి, సూరి, శివ, మహేష్, సాయి, కుమార్, సలీం, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, ప్రసాద్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకు పచ్చని తెలంగాణ సిఎం కేసీఆర్ లక్ష్యం

**- ఎంపిపి కునారపు రేణుకా దేవి**

ఓదెల, ప్రభాత వార్త:

ఆకు పచ్చని తెలంగాణ సిఎం కేసీఆర్ లక్ష్యం అని ఎంపిపి కునారపు రేణుకా దేవి అన్నారు. ఓదెల మండలంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో హరిత దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ గ్రామాలతో పాటు ఓదెల, పోత్కపల్లి, నాంసానిపల్లి గ్రామాలలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రోజు రోజుకు పర్యావరణం కలుషితం అవుతుందని, పెద్ద ఎత్తున మొక్కలు పెంచడం ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఓ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపివో అబ్దుల్ వాజీద్,



సర్పంచులు ఆళ్ల రాజిరెడ్డి, తిప్పారపు చిరంజీవి, పులుగు తిరుపతి రెడ్డి, గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, పోతుగంటి రమరాజు, అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, ఉప సర్పంచులు ఈరవేణి రమేష్, వంగ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్, అధికారులు అంగన్‌వాడీ టీచర్స్, పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త :

ఎఐసీసీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరికట్ల సంజీవ్, డైరెక్టర్లు మద్దెల సుధీర్, తోట



మల్లేశం, నాయకులు తడగొండ తిరుపతి, సుంకరి రవి, చెట్ల కిషన్, పురుషోత్తం, అనీల్ గౌడ్, వడ్లూరి ప్రవీణ్‌కుమార్, దేశెట్టి లక్ష్మీరాజం, మంద సత్తయ్య, బల రాంరెడ్డి, లింగంపెల్లి సత్తయ్య, బొడ్డు రమేష్, మహిబుబ్ తదితరులు ఉన్నారు.

## నాయిని చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలి

**- కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్**

జమ్మికుంట, ప్రభాతవార్త:



జమ్మికుంట నాయిని చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని జమ్మికుంట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువులో జమ్మికుంట పట్టణ ప్రజల కోసం బోటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. త్వరలో నాయిని చెరువను అధికారులతో పరిశీలించి బోటింగ్ ఏర్పాటు చేస్తాం అని గెల్లు హామీ ఇచ్చారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆనాధ పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ




జమ్మికుంట, ప్రభాత వార్త:

ఏఐసిసి మాజీ అధ్యక్షుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 53వ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన ఆనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ.... భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి నిబద్ధతగా పనిచేస్తున్న కృషివలుడు ప్రజల కోసం అన్ని త్యాగం చేసిన మహర్షి, కోట్ల మందితో కోట్ల అడుగులు వేసిన బాటసారి, భారతదేశ ఆశాజ్యోతి యువతకు స్పూర్తి నియంత పాలనలో నలిగిపోతున్న దేశ ప్రజల కోసం పోరాడుతున్న నాయకుడు, హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజల్ని ఏకతాటిపై నడిపించేటువంటి దీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, ఎర్రం సతీష్ రెడ్డి, సలీం, గోడిశాల పరమేష్, రంజీత్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, భోగం సాయి, పైడిపల్లి దేవేందర్, గుండ్ల వెంకన్న, ముద్దమల్ల రవి, రాకేష్, నవదీప్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో కళకళలాడుతున్న గ్రామాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంతో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మడిపల్లి ప్రకృతి వద్ద హరితోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఈజిఎస్ టిఏ గ్రామస్థాయి అధికారులు, క్షేత్ర సహాయకుడు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో కమాలాపూర్ టాప్

**ఒకేరోజు 6901 కూలీల హాజరు..**
**ఎంపిడివో, ఎపివోలను అభినందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం కింద ఆర్థిక పరిపుష్ట కల్పిస్తున్నది. అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గంలోని కమాలాపూర్ మండల పరిధిలోని 24 గ్రామాల పరిధిలో ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేది నుండి ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మొదట ఏప్రిల్ నుండి మే మొదటి వారం వరకు ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరైనప్పటికి రాను రాను ఎండ తీవ్రతకు వడగాలులు వీచడంతో కొద్ది మొత్తంలో కూలీల సంఖ్య తగ్గిపోయింది. గత వారం రోజులుగా మండలంలో ముమ్మరంగా పనులు మొదలయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పది వసంతాల ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా సోమవారం హరితహారం పనుల కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు 6901మంది హాజరై రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ముమ్మరంగా పనిచేసారు. ఈ సంవత్సరం రాష్ట్ర చరిత్రలోనే ఉపాధి హామీ పనుల కింద ఒక్కరోజు ఇంతమంది కూలీలు హాజరుకావడం హర్షనీయం. ఈ విషయంపై ఎంపిడివో పల్లవి, ఎపివో రమేష్‌లను ప్రభాతవార్త ప్రశ్నించగా వారు ఈ విధంగా స్పందించారు. కమాలాపూర్ మండలంలోని 24గ్రామాల పరిధిలో 8094 కుటుంబాలు ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకోగా, 11వేల మందికి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 10,141మందికి ఆధార్‌కార్డుతో ఉపాధి హామీ పనులు లింక్ అయ్యాయని తెలిపారు. 10,513మందికి ఉపాధి హామీ పనులను కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. చెరువులలో పూతిక తీత పనులు, ఫీడర్ ఛానల్ పనులు, ఫిల్టర్ ఛానల్ పనులు, ఎస్సారెస్పి కెనాల్ పనులు, హరితహారం పనులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో, ఎపివోలు తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ బాధ్యతలను ఫీల్డ్ అసిసెంట్లు, పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ప్రతి కూలీకి ఒకరోజుకు 137రూపాయల నుండి 221 రూపాయలు కూలీ లభిస్తుందని అన్నారు. సోమవారం వాతవరణంలో మార్పులు రావడంతో 24గ్రామాల పరిధిలో అత్యధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు హాజరై చెరువు పూతిక తీత పనులు చేపట్టగా అనంతరం 2700 చెట్లు నాటే గుంతలను తవ్వి సిద్ధం చేయగా వేపుగా ఉన్న 630చెట్లను నాటడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎంపిడివో పల్లవిని, ఎపివో రమేష్‌ను, ఫీల్డ్ అసిస్టెంట్లను, పంచాయితీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉపాధి హామీ పనులు కల్పించడంలో కమాలాపూర్ మండలం టాప్‌లో నిలబడింది. ఈ ఉపాధి పనులపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## ఎన్నికల లబ్ధి కోసమే బీసీలకు రుణాలు

చందుర్తి, ప్రభాతవార్త : ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులాలకు రుణాల ప్రకటించారని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. సోమవారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ విభజించి పాలించు అనే సూత్రాన్ని నమ్ముకొని ఈసారి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కేసీఆర్ చూస్తున్నారన్నారు. బీసీ బంధు కొన్ని కులాల వారికే మాత్రం ప్రకటించి మరికొందరు బీసీలను విడగొట్టే దుర్మార్గపు చర్యకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. 10 లక్షల రూపాయల దళిత బంధు, వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఎలాంటి సర్టిఫికెట్లు అడగకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను మభ్యపెట్టి లక్ష రూపాయల సాయం అందిస్తానని చెబుతూ పలు రకాల సర్టిఫికెట్లను అడగడంక ఏసీఆర్ నయవంచనకు నిదర్శనమన్నారు. నేటితో బీసీ బంధు గడువు ముగుస్తుండడంతో ప్రజలు మీసేవా కేంద్రాల ముందు పడిగాపులు కాస్తున్నారని, ఒకవైపు ఎండల తీవ్రత ఉక్కపోతతో ప్రజలందరూ సతమతమవుతుంటే బీసీబంధు కోసం ప్రజలు తిండి తప్పలు లేకుండా ఎండకు ఎండుతూ ఉక్కపోతను భరిస్తూ మీసేవా కేంద్రాలలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో బీసీ కార్పోరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు బీసీలకు ఉపాధి కల్పించేవని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాల పాలనలో బీసీల కోసం ఖర్చు చేసింది శూన్యమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన కేసీఆర్ సబ్బండ వర్గాలను మోసం చేసి మళ్లీ గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. కేసీఆర్ చేస్తున్న మోసాలను, అవినీతి, మాయమ ఆటలను యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దించడం ఖాయమన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి బీసీలు మోసపోవద్దని, కేవలం ఎన్నికల కోసమే బీసీ బంధు పథకం తీసుకువచ్చారు తప్ప ఎవరికి బిసి బంధు అమలు కాదన్నారు. కొద్ది మందికి మాత్రమే రుణసాయం చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి పోలీసు స్టేషన్ ఆవరణలో రూరల్ సిఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు పండ్లు పంపిణీ**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్ మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన ప్రజా నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉండేందుకు రాహుల్‌గాంధీ ముందుకు వచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశంకోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని రాహుల్ నేతృత్వంలో పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసంకాంగ్రెస్ పార్టీ అనునిత్యం పేదల పక్షాన ఉండి ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల భాను, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మోర లక్ష్మీరాజం, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, కటకం రాజశేఖర్ కొత్త రవిగౌడ్, ఎడమల భూపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, ప్రశాంత్‌రెడ్డి, కాళిదాసు, గొంటి అనుష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ వాసికి డాక్టరేట్...

**అభినందించిన ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంఘం నేతలు**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన బొడిగె మమతకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబిఏలో డాక్టరేట్ పిహెచ్‌డి పట్టాను శనివారం నాడు అందుకున్నారు. నిరుపేద కుటుంబంలోని బొడిగే శ్రీమతి-మల్లయ్య దంపతులకు సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన హుజురాబాద్‌లోనే ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించారు. హన్మకొండలో డిగ్రీ పూర్తి చేసిన మమత అనంతరం ఉన్నత చదువుల కోసం ఆసక్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబిఏ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. ఆ తదుపరి ప్రొఫెసర్ వి శేఖర్ పర్యవేక్షణలో భారత బ్యాంకింగ్ రంగంలో కస్టమర్ ఆధారిత బ్రాండ్ ఈక్విటీని నిర్ణయించే అంశాలపైన పరిశోధనలు చేసి ప్రాజెక్టును అందజేసారు. ఆమోదించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మమతకు డాక్టరేట్ ప్రధానం చేసారు. ఈ సందర్భంగా సోమవారం మమతను హుజురాబాద్ డివిజన్ ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మారపెల్లి సంజీవరావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సురంగల్ సత్యం, కుర్రోల్ల కంపెనీ ఉపాధ్యక్షులు అంబాలవెంకటేష్, హుజురాబాద్ డివిజన్ కోశాధికారి తిరుపతి, రొంటాల సుమన్, సుధీర్, సతీష్‌లతో పాటు పలువురు మమతను అభినందించారు.

## ఆలయ పున: నిర్మాణం కోసం మహాదేవునికి ప్రత్యేక జలాభిషేకం.



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: పల్లవ రాజులు, కాకతీయ రాజుల కాలంలో సుమారు 800వందల సంవత్సరాల క్రితం నిర్మించి ప్రతిష్టించిన మహా శివలింగాన్ని వేద పండితులచే శాస్త్రోక్తంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మూలవిరాట్‌ను పక్కకు జరిపి అదేస్థానంలో కొత్త ఆలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా ఎలాంటి అరిష్టాలు వాటిల్లకుండా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శివాలయంలో బుధవారం ఉదయం 5గంటల నుండి పరమశివునికి ప్రత్యేక జలాభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బస్వాంగులం శంకరయ్య తెలిపారు. చెల్పూర్‌ను ఆనుకుని ఉన్న ఆమ్లెట్స్ కుర్మపల్లి, రాజపల్లి, తోకలపల్లి, శాలపల్లి, చెల్పూర్ గ్రామంలోని ప్రతి ఇంటి నుండి కలశం, మంగళహారతి, ప్రతి ఇంటి నుండి బిందెడు మంచినీరు తీసుకువచ్చి మహాదేవునికి జలాభిషేకం చేసి దేవుని కృపకు పాత్రులు కావాలని అర్చకులు శంకరయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఆషాడమాసం తొలి సోమవారం కావడంతో స్వామి వారికి 18రకాల ద్రవ్యాలతో మహాన్యాస రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు విధిగా బుధవారం హాజరుకావాలని విజ్ఞప్తి చేసారు.

## పాపయ్యపల్లెలో హరితోత్సవ సంబరాలు

**- మొక్కలు నాటిన సర్పంచ్ నక్క రేవతి**

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తంగళపల్లి మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో సర్పంచ్ నక్క రేవతి ఆధ్వర్యంలో హరిత ఉత్సవ సంబరాలు జరిపి మహిళలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో గ్రామస్తులందరూ భాగస్వాములై మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలు

## కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపిస్తున్నా కూడా కండ్లు చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముత్తారం మండలం ఓడేడు వంతెన వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి మంథని నియోజక వర్గ ప్రజలు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. కేవలం నాలుగేళ్ల కాలంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తుంటే దాన్ని కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆనాడు అధికారంలో ఉండి మంత్రులుగా ఉన్న సమయంలో ఖమ్మంపల్లి, ఓడేడు బ్రిడ్జిలు కట్టించాలని ఆలోచన, సోయి ఎందుకు రాలేదని, ఎన్ని ఏళ్ల ప్రజలను మభ్య పెట్టి ఓట్లు వేయించుకుంటారని అన్నారు. నియోజక వర్గంలో ప్రజల కష్టాలు తీర్చేలా 23 బ్రిడ్జిల నిర్మాణాలను పూర్తి చేసిన చరిత్ర పుట్ట మధూకర్‌కే దక్కితుతుందని అన్నారు. అయితే కొన్ని కారణాలతో నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగుతున్న ఓడేడు బ్రిడ్జీని చూపిస్తూ బ్రిడ్జీ నిర్మాణం ఎందుకు చేయలేదేన ప్రశ్నించడం, పిండాలు పెట్టడం సిగ్గు చేటని అన్నారు. మరోసారి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఎర్రవెల్లి పాపారావు, ఇల్లందుల అశోక్, పూదరి మహేందర్, రాగుల సతీష్, నరెడ్ల రమేష్, దాసరి దామోదర్, నరెడ్ల రాములు, కట్ట వీరాచారి, నాగుల గణేష్, కెంగర్ల లక్ష్మణ్, మంద సమ్మయ్య తదితరులున్నారు.



# పచ్చదనంతో తెలంగాణ సస్యశ్యామలం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న హరితహారంతో తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో సస్యశ్యామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సుద్దాల గ్రామంలో డి 86 కాలువ గట్టుపైన సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకలలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. మొక్కలను నాటి ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని, తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, పురం ప్రేమ్ చందర్ రావు, ధీకొండ భూమేష్, సర్పంచ్ కాసర్ల అంజలి, ఎంపిటిసి నిర్మల ఓదెలు, రాజు, బొంకూరి అయిలయ్య, శ్రీనివాస రావు, ప్రశాంత్, బోయిని ముత్యాలు, సదయ్య, శ్రీనివాస్, సతీష్, కిషన్ రావు, పోచాలు, గ్రామ పాలక వర్గం, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఘనంగా హరితోత్సవం

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలో సోమవారం వివిధ గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం తాడికల్, లింగాపూర్, కాచాపూర్, కేశవపట్నం తో పాటు తదితర గ్రామాల్లో సంపద వనాలు ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో కాజా బషీరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రోజు రోజుకు పర్యావరణం కలుషితం అవుతుందని, పెద్ద ఎత్తున మొక్కలు పెంచడం ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కీసర సుజాత సంపత్, అంతం వీరారెడ్డి, కొండ్ర రాజయ్య, ఎంపిటిసి బుద్దార్తి సంపత్ వరలక్ష్మి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఏపీవో కూన శారద, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# అకుపచ్చని తెలంగాణ సిఎం కేసీఆర్ లక్ష్యం

## మున్సిపల్ పరిధిలో 2000 మొక్కలను నాటిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆకు పచ్చని తెలంగాణను నిర్మించడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక విరివిరిగా మొక్కలను నాటి వాటిని కాపాడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలో హరితహారం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మాచనపల్లి రోడ్డులో హరితహారంలో భాగంగా సుమారు రెండు వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి సిఎం కేసీఆర్ కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా హరితహారం పేరుతో మొక్కలను నాటి వాటికి జీవం పోస్తున్నాడని చెట్లు బాగుంటేనే వర్షాలు సమృద్ధిగా పడతాయని నేటి మొక్కే రేపటి వృక్షమని ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటడం అలవాటు చేసుకుంటే రాబోయే తరానికి చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ దొరకక ఎంతో మంది మృత్యువాత పడ్డారని, మొక్కలను నాటి చెట్లను పెంచితే ఆక్సిజన్ కొనుక్కోవాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, పొనగంటి సారంగం, శ్రీలత, సదానందం, రవీందర్, శ్రీనివాస్, రమేష్, వీరన్న, సదానందం, మాధవి, శివ శంకర్, నాయకులు నరేష్, మున్సిపల్ సిబ్బంది మహేష్, కొడెం రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రూరల్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన కోరే కిషోర్


జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట రూరల్ సిఐ గా కోరే కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జమ్మికుంట రూరల్ సిఐ గా విధులు నిర్వహించిన జవ్వాజీ సురేష్ బదిలీపై ఆసిఫాబాద్ కు వెళ్ళగా సిరిసిల్ల సిసిఎస్ లో సిఐగా పనిచేసిన కోరే కిషోర్ జమ్మికుంట రూరల్ సిఐగా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీణవంక, ఇల్లందకుంట మండలాలలో శాంతిభద్రతలకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నన్ను నేరుగా కలవచ్చని అని అంతేకాకుండా శాంతి భద్రతల విషయంలో ఎవరైనా విఘాతం కల్పిస్తే సహించేది లేదని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా నన్ను పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ రెండు మండలాల ప్రజలు, నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని, శాంతిభద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించలేదని ఆయన అన్నారు.

## చిగురుమామిడి విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈగా ప్రకాషం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రం విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో నూతన ఏఈగా మంథని ప్రకాషం విధుల్లో చేరి బాధ్యతలు తీసుకున్నారు. వీరు పెద్దపల్లి జిల్లా నుండి బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇంచార్జిగా లక్కిరెడ్డి రాజిరెడ్డి కొనసాగిన నేపథ్యంలో రెండు సెక్షన్లు ఇందుర్తి, చిగురుమామిడి ఒక్కరే చూసుకోవడం వలన శాఖ పర ఇబ్బందులు నేటి నూతన ఏఈ నియామకంతో తీరిపోనున్నట్లు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది ఈ సందర్భంగా నూతన ఏఈకి స్వాగతం పలికారు.

## తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మున్నూరుకాపు సంఘ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘ పిలుపు మేరకు సోమవారం రోజున చిగురుమామిడి మండల మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు కంది శంకర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ జింక జయంత్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 40లక్షల మందికి పైగా ఉన్నారని, అందరూ పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉండగా, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక, ఉన్నత విద్యను అభ్యసించలేక, విద్య, ఉపాధి ఉద్యోగ రంగాలలో వెనుకబడిపోయి కూలీలుగా మారుతున్నారని, మా బిడ్డల అభివృద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వినతి పత్రంలో కోరారు. మున్నూరుకాపుల న్యాయమైన కోరికల్లో కోకాపేట మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి మరిన్ని ఆర్థిక నిధులు మంజూరు చెయ్యాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో ఒక్కో జిల్లాలో ఎకరం విస్తీర్ణంతో విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ భవనాలను నిర్మించుట కొరకు నిధులు మంజూరు చెయ్యాలని, మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఐదు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు కంది శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు సంఘ ప్రధానకార్యదర్శి కానవేని శివకుమార్, వివిధ గ్రామాల మున్నూరుకాపు సంఘ గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు కయ్యం వీరయ్య, గంధం నారాయణ, బుద్దార్థి మహేందర్, ఆది శ్రీకాంత్, గంద్రత్ భీమయ్య, కానవేని మచ్చయ్య, జవాజి రాములు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లు ఆధారం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మానవ మనుగడకు చెట్లు ఆధారమని,జీవకోటికి ప్రాణవాయువు అవసరమని రాష్ట్ర సాంఘీక శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ బతుకమ్మ కుంట అటవీ క్షేత్రం,ధర్మపురి మండలం నెరెళ్లలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం అబ్బురపరిచే విధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రణాళికబద్దంగా,భావితరాల వారికి పర్యావరణ సంపదను అందించేందుకు ప్రవేశపెట్టి,ఇప్పటి వరకు 8 విడతల్లో రాష్ట్రంలో 230 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యం కాగా,273 కోట్ల మొక్కలు అధికారుల కృషి,ప్రజల భాగస్వామ్యంతో నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు.మొక్కల సేకరణకు జిల్లాలో నర్సరీలను ఏర్పాటు చేయడం,అవసరమైన మొక్కలు పెంచడం జరిగి,ఆయా ప్రాంతాలలో పండ్లు,పూలు,నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని అన్నారు.స్థానిక సంస్థలలో 80 శాతం మొక్కలు సంరక్షించడానికి చట్టం రూపొందించడం జరిగిందని అన్నారు.జెడ్పి చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఆ కాలంలో అశోకుడు చెట్లు నాటాడని మనం పుస్తకాల్లో చదివాం...కానీ రాష్ట్రంలోని ప్రజలకు అవసరమైన పచ్చదనం అందించాలనే ముందుచూపుతో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హరితాహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి,7.78 శాతం గ్రీనరీ కవరేజి చేయడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ భావితరాల వారి జీవనానికి అవసరమైన వాయువు,నీరు అందించడానికి మొక్కల పెంపకం దోహదపడుతాయని అన్నారు.ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేయడం,అవసరమైన మొక్కలు పెంచడం జరుగుతున్నాయని,గ్రీన్ ఆక్షన్ ప్లాన్తో సుందరీకరణ పనులు చేపట్టడం,మొక్కలను సంరక్షించడం జరుగుతున్నాయన్నారు.జిల్లాలో 409 పల్లెప్రకృతి వనాలు,90 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 13 ఎకరాలలో 10 బ్లాకుల్లో దశాబ్ది వనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సారంగాపూర్లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర ఆలోచనలతో హరితహారం పవిత్ర కార్యక్రమాన్ని రూపొందించి ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ప్రయత్నమని అన్నారు. యాదాద్రి మోడల్లో మొక్కలను పెంచడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు,తదితరులకు ప్రశంసాపత్రాలు మెమోంటోలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి,స్థానిక సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిపి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆలోచనతోనే...కేబుల్ బ్రిడ్జీ నిర్మాణం

**-ఈనెల 21న కేబుల్ బ్రిడ్జీ ప్రారంభం**

**-ముఖ్య అతిథిగా రానున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

**-సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** 2012-13 సంవత్సరం తెలంగాణ ఉద్యమ సమయంలో ఒరైతు ఆలోచన విధానంతో సదాశివపల్లి మానేరుపై కేబుల్ బ్రిడ్జీ నూతనంగా ఎంతో అద్భుతంగా నిర్మించుకోవడం జరిగిందని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని జీవి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సదాశివపల్లి మానేరుపై కరీంనగర్ బైపాస్, కమాన్ వరకు నాలుగు లైన్ల రహదారిని నిర్మించడం జరిగిందన్నారు. సదాశివపల్లి నుండి మానేరు పై కిలోమీటర్నర కేబుల్ బ్రిడ్జిను 224 కోట్ల రూపాయలతో దేశంలోని మూడవ స్థానంగా బ్రిడ్జీ నిర్మించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 450కోట్ల రూపాయలతో చేపట్టిన రివర్ ఫ్రంట్ మరో ఏడాది కాలంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్కు కేబుల్ బ్రిడ్జీ ఆణిముత్యంగా నిలచిందన్నారు. 2012-13లో మానకొండూర్ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ మానేరుపై ఒకటి వంతెన ఉండడంతో వర్షాకాలం దృష్ట్యా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, కమాన్ చౌరస్తానుండి హౌసింగ్ బోర్డ్ బైపాస్ మానేరు పై సదాశివపల్లి వరకు చిన్న బాట ఉండేదని అదేవిధంగా బ్రిడ్జి నిర్మించుకుంటే పలు మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని సదాశివపల్లి గ్రామానికి చెందిన రైతు చెప్పిన ఆలోచన విధానాన్ని విన్న బోయినపల్లి వినోద్కుమార్, గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్ ఆలోచన చేసి రైతు ఆలోచన బాగుందని వెంటనే కేసీఆర్ దృష్టికి తీసుకెల్లడంతో సదాశివపల్లి మానేరుపై కేబుల్ బ్రిడ్జ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 21న రానున్నారని తెలిపారు. ఈనెల 21, 22 రెండు రోజులపాటు కేబుల్ బ్రిడ్జ్పై లేజర్ లైట్స్, ఫౌండేషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జివిఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, రామంచ గోపాల్రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రామాంజనేయ, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్గౌడ్, కడారి ప్రభాకర్, శ్యాంసోన్, దండబోయిన శేకర్, పురం అనిల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏఐసిసి మాజి అధ్యక్షుడు రాహుల్గాంధీ 53వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో రాహుల్గాంధీ పేరు మీద ప్రత్యేక పూజ అర్చన కార్యక్రమాలను నిర్వహించి వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను భారత్జోడో యాత్రతో దేశంలో నెలకొన్న విద్వేశాలను తొలగించి ఏకతాటిపై నడిపించి ప్రజల మన్ననలను పొందితే ఓర్వలేని మోడీ పార్లమెంట్లో ఆదానిపై మాట్లాడినందుకు పార్లమెంట్ నుండి రాహుల్గాంధీని బహిష్కరించి అక్కసు వెళ్ళదీసుకున్నారన్నారు. అది గమనించిన కర్ణాటక ప్రజలు అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడం శ్రీనివాస్, అరెల్లి రమేష్ గౌడ్, మోహన్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, రామ్రెడ్డి, సప్పి రవి, మర్రి వీరారెడ్డి, జెలేందర్రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకుపచ్చ తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆకుపచ్చ తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంతర్గాం మండలంలోని కుందనపల్లి జిపి పరిధిలో గల రైల్వే బ్రిడ్జీ వద్ద ఉన్న కన్నాల అటవీ బ్లాక్లో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. కుందనపల్లిలోని కన్నాల రిజర్వ్ ఫారెస్ట్లో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పచ్చదనం పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలపూ రూపొందించిన గ్యాలరీని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, రామగుండం కమీషనర్ సుమన్ రావు, వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధిఆకారి చంద్రమౌళి, ఎఫ్ఆర్ఓలు సిహెచ్.నాగయ్య, వి.శ్రీనివాస్ రావు తదితరులున్నారు.



### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్వి

# చీకటి ఒప్పంద రాజకీయాలు

**-గతంలో జరిగిన నేరెళ్ల, కార్ఖానగడ్డ ఘటనల్లో పొన్నం చేసిన రాజకీయాలు ఇందుకు నిదర్శనం**

**-ప్రజలందరికి పొన్నం రాజకీయాలు అర్ధమయి పలు ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేశారు**

**-బండి సంజయ్పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రం ఖండిస్తున్నాం**

**-బహిరంగ చర్చకు ఎప్పుడైనా సిద్ధం**

**-బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్రావు వ్యాఖ్యలు**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన చీకటి రాజకీయాలతో ఉనికి లేకుండా పోయారని, మళ్లీ ఉనికి కోసం పాకులాడుతున్నారని, అందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్కుమార్పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని, పొన్నం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్రావు తెలిపారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లోగడనేరెళ్లలో జరిగిన దళితుల ఘటనను పక్కదారి పట్టించడానికి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యవహరించిన తీరు, మంత్రి కేటీఆర్కు చేసిన మేలు రాజకీయాలు అందరికి తెలుసన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలోని కార్ఖాన గడ్డలో ఎలక్షన్ సందర్భంగా జరిగిన గొడవలు ఎవరి స్వలాభం కోసం చేయించారో, దాంతో ఎవరికి మేలు జరిగిందో పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ రాజకయిాలు ప్రజలందరికీ అర్ధమయ్యాయని, అందుకే పలు ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ కూడా రాలేదని, ప్రజలు పొన్నంను తిరస్కరిస్తున్నారనే విషయం గుర్తుపెట్టుకుని మాట్లాడితే మంచిదన్నారు. బండి సంజయ్ ఖర్చంతా గంగుల కమలాకర్ భరిస్తున్నారని, ఈటల రాజేందర్కు ప్రాధాన్యత తగ్గించడానికి పాదయాత్ర చేస్తున్నారనడం పొన్నం ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి ఉన్న బొమ్మా, బొరుసు లాంటివనీ, చివరికి కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ సహా ఎవరికి ఏ పదవులు కట్టబెట్టాలో డిసైడ్ చేసేది ప్రగతి భవన్ నుంచి కేసీఆర్ అని, తెలంగాణలో కాంగ్రెస్కు ఓటేస్తే, బీఆర్ఎస్కు ఓటు వేసినట్టేన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక పార్టీ మోడి నేతృత్వంలోని బీజేపీ మాత్రమేనని, బండి సంజయ్ పాదయాత్రతో బీజేపీకి పెరిగిన గ్రాఫ్ను చూసి కేసీఆర్ గుండెల్లో వణుకు మొదలైందని, అందుకే కాంగ్రెస్ పార్టీని లేపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. పొన్నం ప్రభాకర్ చేసిన సవాళ్లకు, బహిరంగ చర్చకు బిజెపి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జయంతి

**తిమ్మాపూర్ :** మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఈవ జ్యోతి,పేదల పెన్నిది, ప్రతి క్షణం ప్రజల కోసం,ప్రతిఆలోచన దేశం కోసం,ప్రతి అడుగు,ప్రజల శ్రేయస్సు కోసం,ప్రజా నాయకుడు రాహుల్ గాందీ పుట్టిన రోజు సందర్బంగా కేక్ కోసీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి అనిల్ కుమార్,ఎస్ ఎల్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ కాంగ్రేస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకున్న వన్టౌన్ పోలీసులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటోలో అనుమానాస్పందంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను వన్టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారిని తనిఖీ చేయగా, నాలుగున్నర తులాల బంగారం, వెండి, ఒక బైక్, ఆటో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. విచారించగాగత కొన్ని రోజులుగా ఇళ్లలో దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నారని తెలిపారు. గోదావరిఖని కాకతీయ నగర్కు చెందిన ఐత వెంకటేష్, బెజ్జంకి పృథ్వీ రాజ్, రేణికుంట్ల రవితేజ, తాడబోయిన సాయి క్రిష్ణలను అరెస్ట్ వీరిని రిమాండ్ చేసి జైలుకు పంపించినట్లు సోమవారం విలేకరుల సమావేశంలో గోదావరిఖని వన్టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావులు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రమేష్, ఎఎస్ఐ మల్లయ్య, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ గోపతి వెంకటేష్, తీట్ల శ్రీనివాస్, కనకం సురేష్లను సిఐలు అభినందించారు.



# ట్రాన్స్ జెండర్లు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

**- ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ కార్డు కోసం ఫారం 6 నింపి సమీప బిఎల్ఓకు అందజేయాలి**
**- ముగ్గురు ట్రాన్స్ జెండర్‌లకు గుర్తింపు కార్డులు పంపిణీ - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని ఉన్న ట్రాన్స్ జెండర్లు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు ట్రాన్స్ జెండర్‌లకు కలెక్టర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికి 17 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు అందజేశామని తెలిపారు. గుర్తింపు కార్డుల కోసం జిల్లా సంక్షేమ అధికారి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కరీంనగర్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ కార్డు కోసం ఫారం 6 నింపి సమీప బిఎల్‌ఓకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ట్రాన్స్ జెండర్‌లకు కావలసిన అన్ని సర్టిఫికెట్లను జిల్లా యంత్రాంగం అందజేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికల సంఘం ట్రాన్ జెండర్లకు ఓటు హక్కు కల్పించిందని, ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, డిసిపి శ్రీనివాస్, ఆర్డిఓ ఆనంద్‌కుమార్, ఇంచార్జి డిడబ్ల్యూఓ సబిత, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- అపోహాలను సృష్టించే వాట్సాప్ మెసేజ్‌ను చూసి తొందరపడవద్దు**
**- ఏమైన ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలి**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** బక్రీదు పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బక్రీదు పండుగ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ముస్లిం, హిందూ మత పెద్దలతో, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ల పరిధిలోని ఈద్గాల వద్ద శానిటైజేషన్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను వధించరాదని, అనారోగ్యంతో ఉన్న పశువులను కూడా వధించరాదని ఆయన అన్నారు. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని, అవి 24 గంటలు పని చేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ చెక్ పోస్టుల వద్ద పశువులను పశు సంవర్ధక శాఖ డాక్టర్‌లచే జారీ చేసిన సర్టిఫికెట్ ఉన్న వాహనాలను మాత్రమే పంపించాలని ఆయన తెలిపారు. పండుగ సందర్భంగా మున్సిపల్ నీరును సరఫరా చేయాలని అన్నారు. పశువులను వధించే సెంటర్ల వద్ద బ్లీచింగ్ పౌడర్ సప్లై చేయాలని అన్నారు. వేస్టేజ్ కలెక్షన్ కొరకు కటింగ్ బ్యాగులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. వాటిని వెంట వెంటనే అక్కడినుంచి తరలించాలని అన్నారు. మేజర్ గ్రామపంచాయతీలలో ముస్లిం కమ్యూనిటీ ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కూడా పై ఏర్పాట్లను చేయాలని, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఆవులు, దూడలు, అనారోగ్యంతో ఉన్నవాటిని వధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బక్రిద్ రోజు శానిజేషన్ ముఖ్యమని ఆయన తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వెంట వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. బక్రిద్ పండుగలో ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. పండుగలను సోదర భావంతో కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పండుగలను హిందూ ముస్లింలు సోదర భావంతో, ఐకమత్యంతో జరుపుకుంటారని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలో తీసుకోవద్దని, పశువులను ఆక్రమంగా రవాణా చేస్తే సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలని అన్నారు. అపోహాలను సృష్టించే వాట్సాప్ మేసేజ్‌లను చూసి తొందర పడవద్దని అన్నారు. జిల్లాలో ఆరు చెక్ పోస్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంగాధర మండలంలోని తుర్కశిపల్లి, చొప్పదండి మండలం ఆర్నకొండ, కొత్తపెల్లి మండలం చింతకుంట, కరీంనగర్ రూరల్ మండలం, మగ్దూంపూర్, హుజరాబాద్ మండలం పరకాల ఎక్స్ రోడ్, మానకొండూరు మండలం శంషాబాద్ వద్ద చెక్ పోస్టలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిసిపి శ్రీనివాస్, ఆర్డీఓ ఆనంద్‌కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి నరెందర్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మధుసూదన్, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం, హిందూ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో రాష్ట్రమంతా పచ్చదనం





**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకొని 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని,హరితహార కార్యక్రమంతో రాష్ట్రమంతా పచ్చగా మారుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేరెళ్ల గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 2 కోట్ల 73 లక్షలు మొక్కలు నాటి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకై ఒక ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నారని,ఇంకా 2 కోట్ల 30 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాణి ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక దృడ సంకల్పంతో సమాజ శ్రేయస్సు కోసం ఇట్టి పథకాన్ని ప్రవేశపెట్టారని,ఓట్ల కోసం కాదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటుచేస్తూ,ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గ్రామ సర్పంచులను ఇతర అధికారులను,భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామం పచ్చదనంతో నిండిపోయేలా నిరంతరం కృషి చేస్తున్నారని,అందుకు గ్రామ ప్రజల సహకారం తోడైందని అన్నారు.అంతకుముందు గ్రామంలో రూ.65 లక్షల నిధులతో సిసిరోడ్డు,ఎస్సీ కమ్యూనిటీ భవనం,వైకుంతదామం నిర్మాణాల కోసం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,గ్రామ సర్పంచ్ కలిగిరి వసుంధర,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా పర్లపల్లి గ్రామానికి అవార్డు జిల్లాకు గర్వకారణం

**- పర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామపంచాయతీలు పని చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఉత్తమ గ్రామపంచాయితీగా ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్, లిక్విడ్ అండ్ ప్లాస్టిక్ వేస్టేజ్ పచ్చదనం పరిశుభ్రత విభాగాల్లో అవార్డు పొందిన తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం మిగిలిన అన్ని గ్రామపంచాయతీలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్‌ను మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్‌తో పాటు ప్లాస్టిక్ వేస్ట్, మేనేజ్మెంట్ లిక్విడ్ ఆండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో, పరిశుభ్రత పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామంగా పర్లపల్లి నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన పల్లెప్రగతి దినోత్సవంలో అవార్డును తీసుకొని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ గ్రామాన్ని మరిన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకొని ఆదిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశ్రుభత, పచ్చదనంతో ఉండేలా కృషి చేసిన గ్రామసర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్, ఎంపీడీఓ రవీందర్ రెడ్డిలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో హరితోత్సవం

**- మొక్కలు నాటిన పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి మొక్కలను నాటారు. శాస్త్రీయ పద్ధతిలో మొక్కలు నాటిన తర్వాత నీళ్ల పోశారు. హరితోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల పరిరక్షణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కమీషనరేట్ వ్యాప్తంగా విడతల వారీగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని కొనసాగించమన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి (శాంతి భద్రతలు) ఎస్.శ్రీనివాస్, అడిషనల్ డిసిపి (సిఏఆర్) ఎం. భీంరావు, ఏసీపీలు సి .ప్రతాప్, పి.కాశయ్య, ఎస్బిఐ జి. వెంకటేశ్వర్లు, సృజన్ రెడ్డి, ఆర్ఐలు శేఖర్ బాబు, సురేష్, మురళి పాల్గొన్నారు.

